/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

అమరావతి
శుక్రవారం
08-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 245
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, శుక్రవారం, తిథి : నవమి మ.05.30 వరకు, నక్షత్రం: మృగశిర, మ:12.09 వరకు, వర్జ్యం: సా.09.21-11.06 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.33-09.22 వరకు, రాహుకాలం: ఉ.10.42-12.13 వరకు



## నేడు ఢిల్లీకి అగ్ర దేశాల నేతలు..

అతిథులకు రెండు రోజుల పాటు దేశ రాజధానిలో ఆతిథ్యం

2



## ఈ ప్రపంచం అంతా ఒకే కుటుంబం

పలు అంశాలపై స్ఫూర్తినిచ్చే సమగ్ర ఆలోచన


మానవకేంద్రీకృత అభివృద్ధికి కృషిగా మోడీ పిలుపు

కాలమ్‌లో పలు కీలకవిషయాలు వెల్లడి

జీ20 సమ్మిట్‌పై మోడీ కీలక వ్యాఖ్యలు

జీ20 సమ్మిట్‌కు సర్వం సిద్ధం

వివరాలు.. 4లో



## దూసుకుపోతున్న ఆదిత్య

సెల్ఫీ తీసుకుని ఫోటోల చేరవేత

ఇక మరో అత్యద్భుతమైన ఖగోళ దృశ్యం

ఒకే ఫొటోలో భూమి, చంద్రుడు కూడా ఉండడం విశేషం

తొలి 16 రోజులు భూకక్ష్యల్లోనే చక్కర్లు కొట్టనుంది

దాదాపు 4 నెలల సుదీర్ఘ ప్రయాణం చేయాల్సి ఉంటుంది

2



## ఆపరేషన్ 17!

17న తెలంగాణ రాజకీయాల్లో హీట్..

అటు సోనియా.. ఇటు అమిత్ షా

పోటాపోటీగా బీజేపీ-కాంగ్రెస్-బీఆర్ఎస్‌ల బహిరంగ సభలు

రాజకీయ వర్గాల్లో సర్వత్రా ఆసక్తి రేపుతోంది

హైదరాబాద్ స్టేట్ విమోచన దినోత్సవంపై మూడు ప్రధాన పార్టీల ఫోకస్

వివరాలు.. 2లో

### మంచిమాట

లోకంలో అన్నిటికన్నా
సులువైన పని నమ్మకాన్ని
కోల్పోవడం
అన్నిటికన్నా కష్టమైన పని
నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి
అన్నిటికన్నా కఠినమైన పని
నమ్మకాన్ని కాపాడుకోవడం


శుభోదయం

## జి20 అతిథుల కోసం భారత వాద్య దర్శనం



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7 : జి20 సదస్సుకోసం హాజరయ్యే వివిధ దేశాల నేతలకు సిద్ధహస్తులైన వాద్య కళాకారులు భారతీయ సంగీత వారసత్వ సంపదను పరిచయం చేయనున్నారు. వివిధ సంప్రదాయాలకు చెందిన సంగీత రీతులను వీరు ఆధునిక సంగీతంతో మేళవించి అతిథుల వీనులకు విందు చేయనున్నారు. 'భారత వాద్య దర్శనం' పేరుతో 'గాంధర్వ ఆతోద్యం' గ్రూపు ఈ కార్యక్రమాన్ని ప్రదర్శిస్తుంది. ఈ నెల 9న జి20 సదస్సుకోసం హాజరయ్యే దేశాధినేతలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చే విందు సందర్భంగా ఈ కార్యక్రమం జరుగుతుందని అధికారులు తెలిపారు. సంతూర్, సారంగి, జలతరంగ్, షెహనాయ్ తదితర భారతీయ క్లాసికల్ వాద్య పరికరాలు ఈ కార్యక్రమంలో పాలు పంచుకుంటాయని, సంగీత నాటక అకాడమీ దీన్ని రూపొందించిందని దీనికి సంబంధించి విడుదల చేసిన బ్రోచర్లో పేర్కొన్నారు. హిందుస్థానీ, కర్నాటక జానపద సంగీత రీతులతో పాటుగా సమకాలీన సంగీతం కూడా ఇందులో ఉంటుంది. దేశం నలుమూలలకు చెందిన 78 వాద్య పరికరాలు ఇందులో పాలు పంచుకుంటాయని ఆ అధికారి చెప్పారు. 4 హిందుస్థానీ వాద్య పరికరాలు, 18 కర్నాటక సంగీత వాద్య పరికరాలు, 26 జానపద సంగీత పరికరాలు ఇందులో పాలు పంచుకుంటాయి. ఇందులో పాల్గొనే 78 మంది కళాకారుల్లో 11 మంది చిన్నారులు, 13 మంది మహిళలు, ఆరుగురు దివ్యాంగులు, 26 మంది యువ కళాకారులు, 22 మంది వృత్తి కళాకారులు ఉన్నారని ఆ బ్రోచర్లో పేర్కొన్నారు. ఇలాంటి సంగీత కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఇదే మొదటిసారని కూడా పేర్కొంది.

# రైతు బతకాలి.. జగన్ పోవాలి



రాయలసీమను ఉద్యానహబ్‌గా మారుస్తాం

రైతుల్లో చైతన్యంతోనే వ్యవసాయ రంగాన్ని బతికించవచ్చు

టెక్నాలజీ ద్వారా మీ జీవితాల్లో వెలుగులు తీసుకొస్తా

నా ప్రజలే నా బలం: చంద్రబాబు

వెనక్కి తగ్గేది లేదు.. పోరాటం కొనసాగిస్తాం

చేయి చేయి కలుపుదాం.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని చంద్రబాబు ప్రజలకు పిలుపు

**కళ్యాణదుర్గం/గుత్తి, సెప్టెంబర్ 7 (మనం న్యూస్):** సాగునీటి రంగ నిర్వహణలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని టీడీపీ అధినేత చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా కళ్యాణదుర్గంలో నిర్వహించిన 'వ్యవసాయ సంక్షోభంపై ప్రజావేదిక' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. హంద్రీ నీవా, భైరవానితిప్ప ప్రాజెక్టులను పాలకులు అటకెక్కించి పంటలకు నీరందకుండా చేశారని చంద్రబాబు ఎదుట అన్నదాతలు గోడు వెళ్లబోసుకున్నారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ తక్కువ వర్షపాతం నమోదయ్యే అనంతపురం జిల్లా రైతులకు పెట్టుబడి రాయితీ, పంట బీమా ఇచ్చిన ఘనత ..మిగతా 2లో

## జూనియర్ డాక్టర్.. నిర్వాకం..!

మెడికల్ షాప్‌లో.. చికిత్స

వికటించిన.. వైద్యం

చేతులెత్తేసిన... జూనియర్ డాక్టర్

కర్నూలుకు బాధితుడి.. తరలింపు

బాలుడి మృతి

కేసులు లేకుండా.. బాలుడి ప్రాణానికి వెల కట్టిన.. పెద్దమనుషులు, నిందితులు



వివరాలు.. 6లో




02

## ఆసియన్ వికేంద్రీకరణకు భారత్ సంపూర్ణ మద్దతు

## 6 నెలలు ఓపిక పడితే జగన్ ఇంటికే



ప్రతిపక్ష పార్టీ నేతలను టార్గెట్ చేయడం మంచి విధానం కాదు

ప్రతిపక్ష సభ్యులపై కేసులు పెట్టే ఈ విధానాలను పాలకులు విరమించుకోవాలి

ప్రజా స్వామ్యంలో ప్రతిపక్ష పార్టీల పాత్ర ప్రధానమైనది

జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్

**అమరావతి, సెప్టెంబర్ 7 (మనం న్యూస్):** ప్రజా స్వామ్యంలో ప్రతిపక్ష పార్టీల పాత్ర ప్రధానమైనది అన్నారు జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్. పభుత్వం లో ఎవరు ఉన్నా.. మంచి నిర్ణయాలను, కార్యక్రమాలను సమర్థిస్తాం కానీ ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రతిపక్ష పార్టీల పై దాడులు చేస్తే ప్రశ్నించకుండా ఎలా ఉంటాం అని అన్నారు. ప్రాధమిక హక్కులను కాపాడుకునేలా ప్రతిఒక్కరికీ స్వేచ్ఛ ఉంటుందన్న మనోహర్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించారని కక్ష గట్టి ప్రతిపక్ష పార్టీ నేతలను టార్గెట్ చేయడం మంచి విధానం కాదని సూచించారు. ఇటువంటి నిర్ణయాలు ఎవరు చేసినా సమర్థించకూడదని జనసేన పార్టీ భావిస్తుందన్నారు. ఇతర జిల్లాల్లో ప్రశాంతంగా జరిగిన పాదయాత్రలు, ర్యాలీలు భీమవరంలో మాత్రమే ఎందుకు వివాదంగా మారుతున్నాయో అర్థం కావడంలేదని అనుమానం వ్యక్తం చేసారు. గతంలో పవన్ కళ్యాణ్ పర్యటన సమయంలో కూడా గొడవకు వైసిపి ..మిగతా 2లో

## సాగర్ ఆయకట్టు రైతులు వరి పంట వేయొద్దు

సాగర్ ఆయకట్టులో ఆరుతడి పంటలే వేయాలి

రైతులకు మంత్రి అంబటి సూచన

ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసుకోవాలి

గుంటూరు జిల్లా సాగు నీటి సలహా మండల సమావేశంకు హాజరైన మంత్రి అంబటి



**గుంటూరు, సెప్టెంబర్ 7 (మనం న్యూస్):** నాగార్జున సాగర్ ఆయకట్టు రైతులు వరి పంట వేయవద్దు అన్నారు నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు. రైతులు కేవలం ఆరు తడి పంటలు మాత్రమే వేసుకోవాలని సూచించారు. ఈ యేడాది వర్షాభావం కారణంతో నీటి కొరత ఉందన్న ఆయన ..మిగతా 2లో



## ఆపరేషన్ చిరుత!

మెట్ల మార్గంలో బోనులో చిక్కిన మరో చిరుత

రెండు నెలల వ్యవధిలో ఐదు చిరుత పట్టివేత

ఆపరేషన్ చిరుత కొనసాగుతుందన్న భూమన

వివరాలు.. 2లో

## గోసంరక్షణ బాధ్యత భారతీయులందరిది




సాహివాల్ గోసంతతి అభివృద్ధికి కేంద్రం రూ.40 కోట్ల గ్రాంట్

టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి

ఎస్వీ గో సంరక్షణశాల, సప్త గోప్రదక్షిణ మందిరంలో ఘనంగా గోకులాష్టమి వేడుకలు

**తిరుపతి(టీటీడీ), సెప్టెంబర్ 7 (మనం న్యూస్):** గోవు హిందువులకు తల్లి లాంటిదని, భగవంతునితో సమానంగా పూజలు చేస్తారని, అలాంటి గోవును ..మిగతా 2లో



02

## ఢీలా పడ్డ టమాటా

నెల కింది వరకు ఆకాశంలో టమోటా ధరలు

ఒక సమయంలో కిలో రూ.200 దాటిన టమోటా

టమోటా ధరలు పెరిగినప్పుడు రైతులు కోటీశ్వరులు

ఇప్పుడు ఢీలా పడ్డ ధరలు, హోల్ సేల్లో కిలో రూ.3

# ఆపరేషన్ 17!

హైదరాబాద్, సెప్టెంబర్ 7 (మనం న్యూస్): తెలంగాణ రాజకీయాలు జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసింది. ఈ సారి సెప్టెంబర్ 17వ తారీఖున అటు కాంగ్రెస్.. ఇటు బీజేపీ పార్టీలు పోటాపోటీగా బహిరంగ సభలు నిర్వహించేందుకు రంగం సిద్ధం చేసుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ తుక్కుగూడలో.. కమలం పార్టీ సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో పెద్ద ఎత్తున సభలు నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నాయి. తుక్కుగూడ సభకు సోనియాగాంధీ వస్తున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తెలపగా.. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో విమోచన దినోత్సవ వేడుకలకు గత ఏడాదిలాగే అమిత్ షా హాజరు అవుతారని సమాచారం. అయితే, ఈ నెల 17వ తేదీన కాంగ్రెస్ భారీ బహిరంగ సభ నిర్వహించాలని సిద్ధమయింది. దాదాపు పది లక్షల మంది ఈ సభకు హాజరు అవుతారని కాంగ్రెస్ పార్టీ ముందస్తుగానే వెల్లడించింది. తుక్కుగూడను అందుకు వేదికగా హస్తం నేతలు ఎంచుకున్నారు. ఆ తేదీ లేదా అంతకు ముందు రోజు హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) సమావేశాలు జరుగబోతున్నాయి. సోనియా గాంధీ సైతం తుక్కుగూడ సభకు హాజరు కానున్న నేపథ్యంలో.. ఈ సభను తెలంగాణ పీసీసీ ప్రతిష్టాత్మకంగా తీసు కుంటోంది. ఇక. కాంగ్రెస్ తుక్కుగూడ సభకు పోటీగా కమలం పార్టీ సైతం హైదరాబాద్‌లో సభ ఏర్పాటుకు ప్లాన్ చేసింది. పరేడ్ గ్రౌండ్లోనే తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలను కిందటి ఏడాది తరహాలోనే కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలని బీజేపీ ప్లాన్ చేసింది.. ఈ క్రమంలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు కమలం పార్టీ నేతలు తెలిపారు. వీలైనంత ఎక్కువ జనసమీకరణ కోసం ప్రయత్నిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. దీంతో ఒకేరోజు.. అటు తెలంగాణ విమోచన దినోత్సవం.. ఇటు హైదరా బాద్ నగరంలో పోటాపోటీగా కాంగ్రెస్, బీజేపీ కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతో.. రాజకీయ వర్గాల్లో సర్వత్రా ఆసక్తి రేపుతుంది. ఇరు పార్టీలు సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాన్నే లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించే ఛాన్స్ ఉంది. అయినప్పటికీ.. పరస్పర విమర్శలు ఏ స్థాయిలో ఉంటాయనేది ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

**దూకుడుగా బీఆర్ఎస్, సీఎం కేసీఆర్..**

వచ్చే అసెంబ్లీ ఎన్నికల కోసం ముందుగానే అభ్యర్థుల జాబితా ప్రకటించిన బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్.. అదే దూకుడును కొనసాగించేందుకు సన్నద్ధమయ్యారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'పాలమూరు-రంగారెడ్డి' ఎత్తిపోతల ప్రాజెక్టును ఈ నెల 16వ తేదీనే ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారు. అదే రోజున భారీ బహిరంగ సభ నిర్వహించి.. తమ ప్రభుత్వం హామీలు నిలబెట్టుకుందంటూ ప్రజల్లోకి వెళ్లేలా ప్రణాళిక సిద్ధం చేశారు. అంతేగాకుండా ఆ మరుసటి రోజు అంటే 17వ తేదీన దక్షిణ తెలంగాణ జిల్లాల్లో కృష్ణా జలాలతో దేవుళ్లకు అభిషేకాలు, సంబురాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

## నేడు ఢిల్లీకి అగ్ర దేశాల నేతలు..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7 : జీ20 సమావేశానికి హాజరుకావడానికి అగ్ర దేశాల నేతలు నేడు ఢిల్లీకి చేరుకోనున్నారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, బ్రిటన్ ప్రధాని రిషి సునక్, కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో తదితరులకు రెండు రోజుల పాటు దేశ రాజధానిలో అతిథ్యం ఇవ్వనున్నారు. భారత్ మండపం కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించే జీ20 కార్యక్రమంలో ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, సుస్థిర అభివృద్ధి వంటి కీలక అంశాలపై చర్చిస్తారు. చైనా అధ్యక్షుడు జినిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గైర్హాజరు కానున్న విషయం తెలిసిందే.

**రిషి సునాక్..**

బ్రిటన్‌కు చెందిన తొలి భారత సంతతి ప్రధానమంత్రి రిషి సునక్ నేడు మధ్యాహ్నం 1.40 గంటలకు ఢిల్లీకి చేరుకుంటారు. కేంద్ర సహాయ మంత్రి అశ్వినికుమార్‌చౌబే ఆయనకు స్వాగతం పలుకుతారు. ఢిల్లీలోని షాంగ్రిలా హోటల్లో రిషి సునాక్కు బస ఏర్పాట్లు చేశారు.

**జో బైడెన్..**

నేడు సాయంత్రం 6.55 గంటలకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఢిల్లీ చేరుకుంటారు. ఆయనకు కేంద్ర సహాయ మంత్రి వికే సింగ్ స్వాగతం పలుకుతారు. జో బైడెడ్‌ను ఢిల్లీలోని ఐటీసీ మౌర్యలో బస ఏర్పాట్లు చేశారు. బైడెన్ భార్య జిల్ బైడెన్‌కు కరోనా పాజిటివ్ రావడంతో ఆయన జీ20 సమావేశాలకు హాజరవుతారా..? లేదా అనే అంశంపై సందిగ్ధం నెలకొంది. కానీ బైడెన్‌కు కరోనా నెగటివ్ రావడంతో ఆయన భారత్కు రానున్నారు.

**జస్టిన్ ట్రూడో..**

కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో నేడు సాయంత్రం 7 గంటలకు భారత్‌కు చేరుకుంటారు. కేంద్ర సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ఆయనకు ఆహ్వానం పలుకుతారు. ట్రూడో ఢిల్లీలోని లలిత్ హోటల్లో బస చేస్తారు. కెనడాలో ఈ మధ్య ఖలిస్థానీ ఉగ్రవాదం పెరిగిపోతున్న నేపథ్యంలో ఆయన భారత్కు రావడం ప్రధాన్యత సంతరించుకుంది.

**జపాన్ ప్రధాని..**

జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా నేడు భారత్ కు వస్తారు. మధ్యాహ్నం 2.15 గంటలకు పాలం ఎయిరోఫోర్స్ స్టేషన్‌లో దిగుతారు. ఆయనకు కేంద్ర సహాయ మంత్రి అశ్విని కుమార్ చౌబే ఆహ్వానం పలుకుతారు. కిషిదా భారత్‌కు రావడం ఇది రెండోసారి. ఈ ఏడాది మార్చిలో భారత్లో రెండు రోజుల పర్యటనకు వచ్చిన ఆయన.. ప్రధాని మోదీతో సమావేశమై భారత్-జపాన్ సంబంధాలను బలోపేతం చేయడంపై చర్చించారు.

## దూసుకుపోతున్న ఆదిత్య

బెంగళూరు, సెప్టెంబర్ 7 : ఆదిత్య ఎల్1 మిషన్ లక్ష్యం దిశగా దూసుకెళ్తోంది. సూర్యుడి రహస్యాలు ఛేధించేందుకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇటివల రోదసిలోకి ఆదిత్యను పంపించిన సంగతి తెలిసిందే. భూమి నుంచి 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న లాగ్రాంజ్ పాయింట్ దిశగా అది పయనిస్తోంది. అయితే అందుకు దాదాపు 4 నెలల సుదీర్ఘ ప్రయాణం చేయాల్సి ఉంటుంది. ప్రయోగించిన తొలి 16 రోజులు భూకక్ష్యల్లోనే చక్కర్లు కొట్టనుంది. ప్రస్తుతం భూకక్ష్యలోనే తిరుగుతున్న ఆదిత్య ఎల్1 అద్భుతమైన ఫొటోలను తీసింది. ఆదిత్య ఎల్1 మిషన్ ఒక అదిరిపోయే సెల్ఫీ తీసుకుంది. ఇందులో ఎల్1 మిషన్ కనిపించింది. ఇక మరో అత్యద్భుతమైన ఖగోళ దృశ్యాన్ని ఆదిత్య ఎల్1 మిషన్ బంధించింది. ఇందులో ఒకే ఫొటోలో భూమి, చంద్రుడు కూడా ఉండడం విశేషం. సెప్టెంబర్ 4న భూమి, చంద్రుడు ఒకే కక్ష్యలో ఉన్న సమయంలో ఈ ఫొటో తీసింది. దీంతో ఒకే ఫ్రేమ్‌లో ఈ రెండూ కనిపించాయి. ఈ ఫొటో ఖగోళ ఔత్సాహికులతోపాటు అందరినీ విశేషంగా ఆకటుకుంటోంది. ఆదిత్యఎల్1 మిషన్: చూస్తోంది!. సూర్యుడుభూమి ఎల్1 పాయింట్ లక్ష్యంగా దూసుకెళ్తున్న ఆదిత్య ఎల్1 ఒక సెల్ఫీ తీసుకుంది. భూమి, చంద్రుడి చిత్రాలు కూడా తీసింది' అంటూ ఇస్రో ఒక వీడియోను షేర్ చేసింది. కాగా ఆదిత్య ఎల్1 మిషన్ శాటిలైట్‌లో మొత్తం 7 పేలోడ్స్ ఉన్నాయి. ఇవి సూర్యుడి పొరలైన ఫొటోస్పియర్, క్రోమోస్పియర్‌తో పాటు వెలుపల ఉండే కరోనాని అధ్యయనం చేస్తాయి. సౌర జ్వాలలు, సౌర రేణువులతో పాటు అక్కడి వాతావరణం గురించి ఇవి శోధించనున్నాయి.




# ఆసియాన్ వికేంద్రీకరణకు భారత్ సంపూర్ణ మద్దతు

**ఇండో-పసిఫిక్ వ్యూహంలో భారతదేశానిదే కీలక పాత్ర**

**ఉగ్రవాదం, తీవ్రవాదం మనందరికీ పెద్ద సవాళ్లు**

**ఆసియా శిఖరాగ్ర సమావేశాల్లో ప్రధాని నరేంద్ర మోడీ**

**మోడీకి జకార్తాలో ఎన్నారైల ఘన స్వాగతం**

జకార్తా, సెప్టెంబర్ 7 : ఇండోనేషియా రాజధాని జకార్తాలో జరిగిన ఆసియాన్-భారత్ 18వ తూర్పు ఆసియా శిఖరాగ్ర సమావేశాల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. ఆగ్నేయాసియా దేశాల మధ్య సహకారం ఉండాలని సూచించారు. ఆసియాన్-భారత్ సదస్సుకు భారత్ పూర్తి మద్దతుని అందించిందని.. భారతదేశం'యాక్ట్ ఈస్ట్' విధానానికి సదస్సుకు మూల స్థంభం అని కూడా ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇండో-పసిఫిక్ వ్యూహంలో భారతదేశానిదే కీలక పాత్రని స్పష్టం చేశారు. ఆసియాన్‌లో 'కొత్త ప్రచ్ఛన్న యుద్ధం' గురించి చైనా హెచ్చరించిన నేపథ్యంలో ప్రధాని మోడీ ఆసియా శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోడీ ఘాటుగా స్పందించారు. ఆసియాన్-భారత్ కేంద్రీకతానికి, ఇండో-పసిఫిక్‌పై ఆసియాన్ దక్పథానికి భారతదేశం సంపూర్ణ మద్దతు ఇస్తుంది' అని ప్రధాన మంత్రి మోడీ చెప్పారు. అంతేకాదు 'అంతర్జాతీయ చట్టం అన్ని దేశాలకు సమానంగా వర్తించేలా చేయాలని సూచించారు. అంతేకాదు 'ప్రస్తుతం ప్రపంచంలో క్లిష్ట పరిస్థితులు, అనిశ్చిత పరిస్థితులున్నాయని.. ఉగ్రవాదం, తీవ్రవాదం, భౌగోళిక రాజకీయ సంఘర్షణలు మనందరికీ పెద్ద సవాళ్లు' అని ఈ సదస్సులో పాల్గొన్న ఇతర దేశాల నాయకులతో అన్నారు. అంతేకాదు మన చరిత్ర, భౌగోళిక శాస్త్రం భారత్, ఆసియాన్‌లను కలుపుతాయని ప్రధాన మంత్రి మోడీ చెప్పారు. ఈ సదస్సులో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, మానవ హక్కుల పట్ల గౌరవం వంటి ఉమ్మడి విలువలను కూడా పంచుకోవాలని భాగస్వామ్య విలువలతో పాటు, ప్రాంతీయ ఐక్యత, శాంతి, శ్రేయస్సు, బహుళ ధవ ప్రపంచంలో పరస్పర విశ్వాసం కూడా మనల్ని బంధిస్తాయి అని ప్రధాని మోడీ అన్నారు. అంతేకాదు ఈ సదస్సులో పాల్గొన్న ఇతర దేశాల నేతలతో నియమాల ఆధారిత అంతర్జాతీయ క్రమం కోసం పిలుపునిచ్చారు. అవి 'వివిధ ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవటానికి ముఖ్యమైనవి' అని అన్నారు.భారతదేశం, ద్వైపాక్షిక కూటమి మధ్య ఉన్న సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం సంబంధాలలో కొత్త చైతన్యాన్ని నింపిందని కూడా ప్రధాన మంత్రి మోడీ స్పష్టం చేశారు. ప్రపంచ వద్ధిలో ఆసియా దేశాలు ముఖ్య పాత్ర పోషిస్తాయన్నారు. సదస్సులో పాల్గొన్న ఇతరదేశాల నేతలతో ఉన్న ఫోటోని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ప్రధాని మోడీ 'ఆసియాన్-ఇండియా సమ్మిత్ లో మా భాగస్వామ్య దక్పథం, మెరుగైన భవిష్యత్తు కోసం సహకారానికి నిదర్శనం. మానవ పురోగతిని పెంపొందించే భవిష్యత్ రంగాల్లో కలిసి పనిచేయడానికి తాము ఎదురుచూస్తున్నామని ఈ ఫోటోకి క్యాప్షన్ జత చేశారు. జకార్తా శిఖరాగ్ర సదస్సులో దక్షిణ చైనా సముద్రంలో చైనా జరుపుతున్న వాణిజ్యం, సముద్రంలో చైనా జరుపుతున్న కార్యకలాపాలపై ఆసియాలోని పలు దేశాలు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ఆసియాన్ కేంద్రీకరణకు ప్రధాన మోడీ పూర్తి మద్దతును ప్రకటించడంతో వ్యూహాత్మక ప్రాముఖ్యతను సంతరించుకుంది. బుధవారం శిఖరాగ్ర సమావేశాన్ని ఉద్దేశించి చైనా ప్రధాని లీ కియాంగ్ మాట్లాడుతూ.. దేశాల మధ్య వివాదాలతో వ్యవహరించేటప్పుడు 'కొత్త ప్రచ్ఛన్న యుద్ధాన్ని' నివారించడం చాలా ముఖ్యంమని దేశాల మధ్య విభేదాలు, వివాదాలను సముచితంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని జకార్తాలో మోడీ చేసిన ప్రకటనతో ప్రాధ్యాన్యత సంతరించుకుంది. కాగా మోడీ గురువారం తెల్లవారు జామున ఇండోనేషియా చేరుకున్నారు. జకార్తా అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రధాని నరేంద్ర మోడీకి ప్రవాస భారతీయులు ఘన స్వాగతం పలికారు. అంతర్జాతీయ విమానాశ్రయంలో అడుగు పెట్టిన ప్రధాని మోడీకి ఇండోనేషియా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుస్టీ ఆయు బింటాంగ్ ధర్మావతి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో ఇండోనేషియా సాంస్కతిక నత్యాన్ని ప్రదర్శించారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారిక ప్రతినిధి ప్రధాని మోడీ రాకకు సంబంధించిన వీడియోను తన సోషల్ మీడియాలో షేర్ చేశారు.విదేశాంగ మంత్రి జైశంకర్ జకార్తాలోని రిట్జ్-కార్ల్టన్ టెల్‌కు చేరుకున్నారు. ప్రవాస భారతీయులు ఉత్సాహంగా ప్రధాని మోడీకి స్వాగతం చెప్పారు. ప్రధాని మోడీ కోసం టెల్ వద్ద వేచి ఉన్న భారతీయ ప్రవాసులు 'మోడీ, మోడీ' అంటూ నినాదాలు చేస్తూ.. మనకు ఎలాంటి నాయకుడు కావాలి మోడీజీలా ఉండాలి అంటూ నినాదాలు చేశారు. వందేమాతరం అంటూ జాతీయ జెండాను చేతపట్టుకుని ప్రధానికి బ్రహ్మ రథం పట్టారు. హర్ హర్ మోడీ హర్ ఘర్ మోడీ భారీ సంఖ్యలో వచ్చిన చిన్నారులు, మహిళలు నినాదాలు చేస్తూ భారీ సంఖ్యలో ప్రధానికి స్వాగతం పలికారు. అంతేకాదు తాము తెల్లవారుజామున 03:00 గంటలకు ఇక్కడికి వచ్చి మేము మా ప్రధాని మోడీ కోసం ఆసక్తిగా ఎదురుచూసినట్లు టెల్ వద్ద ప్రధాని మోడీ కోసం వేచి ఉన్న భారతీయ ప్రవాస సభ్యులలో ఒకరు చెప్పారు . తాము తమిళ సంఘం నుండి వచ్చాము. మోడీజీకి స్వాగతం పలకడానికి మేము రాత్రి 10:00 గంటల నుండి ఇక్కడ వేచి ఉన్నామని. ఇప్పుడు ప్రధాని మోడీకి స్వాగతం పలకడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## ఆపరేషన్ చిరుత!

తిరుమల, సెప్టెంబర్ 7 (మనం న్యూస్): శ్రీవారి మెట్ల మార్గంలో మరో చిరుత బోనుకు చిక్కింది. అలిపిరి నడకమార్గంలో నరసింహస్వామి ఆలయం 7వ మైలు మధ్య ప్రాంతంలో బోనులో చిరుత చిక్కినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అక్కడికి చేరుకుని పరిశీలించారు. తిరుమల మెట్ల మార్గంలో ఆపరేషన్ చిరుత కొనసాగుతోందని తెలిపారు. రాత్రి పన్నెండు ఒంటి గంట మధ్య ప్రాంతంలో అటవీ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన బోనులో మరో చిరుత చిక్కినట్లు చెప్పుకొచ్చారు. రెండు నెలల కాలంలో మొత్తం ఐదు చిరుతలను అధికారులు పట్టుకున్నామని.. భక్తుల క్షేమం, భద్రత, సౌలభ్యం కల్పించడానికి టీటీడీ పటిష్టమైన చర్యలు చేపడు తున్నట్లు టీటీడీ ఛైర్మన్ వెల్లడించారు. అటవీశాఖ అధికారుల సహకారంతో వారి నిరంతర పర్యవేక్షణలో అలుపెరగకుండా ఆపరేషన్ చిరుత కొనసాగుతుందన్నారు. గుంపులు గుంపులుగా ప్రయాణించమని భక్తులకి నిరంతరం విజ్ఞప్తి చేయడంతోపాటుగా వారి వెంట భద్రత సిబ్బందిని పంపుతున్నామని ఆయన చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా టీటీడీ ఈవో ధర్మారెడ్డి నేతృత్వంలో నిరంతర కృషి జరుగుతోందన్నారు. ఈ క్రమంలోనే రెండు నెలల్లో ఐదు చిరుతలను పట్టుకున్నట్లు చెప్పారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి చిన్న పిల్లలను, వారి తల్లిదండ్రులను నడక మార్గం గుండా అనుమతించడం లేదన్నారు. నిన్నటి నుంచి అలిపిరి నడక మార్గంలో ఊత కర్రలను ఇస్తున్నామని వెల్లడించారు. కర్రలపై ఇష్టం వచ్చినట్లుగా అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తున్నారని, కర్రలు ఇచ్చి మా పని అయిపోయిందని తాము ఎప్పుడు అనుకోవడం లేదని చెప్పుకొచ్చారు. కేవలం భక్తులకు ఆత్మస్థైర్యం అందించేందుకే కర్రలు అందిస్తున్నామన్నారు. 200 మంది అటవీశాఖ సిబ్బంది నిరంతరాయంగా శ్రమిస్తున్నారని, యాత్రికుల విషయంలో వెనక్కు తగ్గే ప్రసక్తే లేదని, విమర్శలకు, బూతులకు జడిసి భద్రతా కార్యక్రమాలను ఆపేది లేదంటూ టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తెలియజేశారు. తాజాగా చిక్కిన చిరుతను క్వారంటైన్ కు తరలిస్తున్నట్లు తిరుపతి వైల్డ్ లైఫ్ డిఎఫ్ఓ సతీష్ రెడ్డి తెలిపారు. దాడి చేసిన చిరుతను గుర్తించేందుకు శాంపుల్స్ ని పంపించినట్లు చెప్పారు. నివేదిక వచ్చిన తర్వాత ఏ చిరుత దాడి చేసిందో నిర్ధారణకు వస్తుందన్నారు. నడకదారికి నలువైపులా వన్యమృగాల సంచారం లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రెండు నడకమార్గాల్లో నిరంతరాయంగా అటవీ శాఖ అధికారుల పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు సతీష్ రెడ్డి తెలిపారు. జూన్ 4న మొదటి చిరుతను టీటీడీ అధికారులు, అటవీశాఖ సిబ్బంది కలిసి బంధించారు. ఇకపై అంతా ప్రశాంతమే అనుకున్నారంతా కానీ ఆగస్టుల అసలు కథ మొదలైంది. చిరుతలో వైల్డ్ యాంగిల్‌ను ప్రపంచం చూసింది. చిన్నారి తినేసిన చిరుత వచ్చే మార్గాలను అన్వేషించారు అధికారులు. అది తిరిగే మార్గాల్లో ప్రత్యేక ట్రాప్‌లు ఏర్పాటు చేశారు కెమెరాలు ఫిట్ చేశారు. ఇలా అష్టదిగ్బంధం చేసిన తర్వాత మరో చిరుత బోనులో పడింది. ఆగష్టు 14 రెండో చిరుత అధికారుల ట్రాప్‌కు చిక్కింది. అక్కడకు మూడు రోజుల తర్వాత మూడో చిరుతను ఆగష్టు 17న పట్టుకున్నారు. ఇక చిరుతలు లేవేమో అనుకున్నారు కానీ భక్తుల్లో ఎక్కడో చోట భయం కలిగింది. కొందరు సీనియర్ అధికారులు మాత్రం ఇంకా చిరుతలు ఉండనే ఉన్నాయంటూ చెప్పుకొచ్చారు. వారి అనుమానమే నిజమైంది. మరోసారి చిరుత జాడను పసిగట్టారు అధికారులు. దీంతో మరోసారి ట్రాప్ ఏర్పాటు చేశారు. అనుకున్నట్టుగానే ఎర కోసం వచ్చిన చిరుత ఆగష్టు 28న బోనులో చిక్కింది. అంతా ఊపిరి పీల్చుకున్న టైంలో వారం రోజుల తర్వాత ఇవాళ సెప్టెంబర్ 6వ మరో చిరుత చిక్కింది. ఇది ఇక్కడితో ఆగుతుందా ఇంకా ఉన్నాయా అన్న అనుమానం భక్తుల్లో పోవడం లేదు.

## రైతు బతకాలి.. జగన్ పోవాలి

(మొదటిపేజీ తరువాయి)

టీడీపీదని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో హంద్రీనీవాపై రూ.4,200 కోట్లు ఖర్చు చేశామన్నారు. అనంతపురం జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించామని.. ప్రాజెక్టులను పూర్తిచేసి ప్రతి ఎకరాకు నీరిస్తామన్నారు. రాయలసీమను ఉద్యానహబ్‌గా మారుస్తామని ఆయన హామీ ఇచ్చారు. రైతుల్లో చైతన్యంతోనే వ్యవసాయ రంగాన్ని బతికించవచ్చని చెప్పారు. 'రైతు బతకాలి.. జగన్ పోవాలి' అని ఈ సందర్భంగా చంద్రబాబు నినదించారు.

**టెక్నాలజీ ద్వారా మీ జీవితాల్లో వెలుగులు తీసుకొస్తా: చంద్రబాబు**

సైకో జగన్‌కు పోలీసులు, ధన బలం ఉండొచ్చు.. ఆ బలం కంటే మిన్నగా ప్రజాబలం తన సొంతమని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమంలో భాగంగా అనంతపురం జిల్లా గుత్తిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు టీడీపీ శ్రేణులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. పోరాటం తన కోసం కాదని, రాష్ట్రాన్ని కాపాడుకోవడం కోసమేనన్నారు. చేయి చేయి కలుపుదాం.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. ఒక్క ఛాన్స్ అని మోసపోయాం.. అరాచక పాలన పోవాలి. ఇచ్చేది పది రూపాయలు.. దోచేది వంద రూపాయలు. ఇసుక ధరలపై ప్రశ్నిస్తే అరెస్టు చేసి జైలులో పెడుతున్నారు. ప్రజలు మాట్లాడే స్వేచ్ఛను కూడా హరించారు. యువగళం ప్రజాగళం.. ప్రజా ఉద్యమంగా మారింది. యువగళం వాలంటీర్లపై పోలీసులు తప్పుడు కేసులు పెడుతున్నారు. అయినా, వెనక్కి తగ్గేది లేదు.. పోరాటం కొనసాగిస్తాం. వ్యాపార కేంద్రమైన గుంతకల్లు పూర్వవైభవం కోల్పోయింది. గుత్తి చెరువుకు నీళ్లు కూడా ఇవ్వలేకపోయారు. తెదేపా హయాంలో హంద్రీనీవా జలాలు తీసుకువచ్చాం. గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మించి కియా పరిశ్రమ తెచ్చాం. పరిశ్రమ ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు వచ్చాయి. సంపద సృష్టించే బాధ్యత.. పంచే బాధ్యత నాది. టెక్నాలజీ ద్వారా మీ జీవితాల్లో వెలుగు తీసుకొస్తా. ఇదే 'బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ'' అని చంద్రబాబు వివరించారు.

## 6 నెలలు ఓపిక పడితే జగన్ ఇంటికే

(మొదటిపేజీ తరువాయి)

దిగిందన్న ఆయన జనసేన సభ వద్ద కూడా పోటీగా వైసీపీ వాళ్లు ప్లెక్సీలు కట్టి రెచ్చగొట్టారంటూ గుర్తు చేసారు. అయినా సామరస్యంగా ముందుకు వెళ్లి సభ నిర్వహించుకున్నాం అని అన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకుల నుంచి సామాన్య కార్యకర్తల వరకు కేసులు పెట్టే విధానాన్ని అందరూ ముక్త కంఠంతో ఖండించాలని మనోహర్ పిలుపు నిచ్చారు. జెండా పట్టుకున్న కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని ఇబ్బంది పెట్టడం సరి కాదన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని అడిగితే అరెస్టులు చేయిస్తారా అన్నారు. ప్రతిపక్ష సభ్యులపై కేసులు పెట్టే ఈ విధానాలను పాలకులు విరమించుకోవాలని కోరిన మనోహర్ ఈ తరహా సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతిపక్షాల సభలు, ర్యాలీల్లో వైసీపీ శ్రేణులు రెచ్చగొట్టే బ్యానర్లు కడుతున్నారని.. దీనిపై పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. ఆరు నెలలు ఓపిక పడితే జగన్ని ఇంటికి పంపటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ సందర్భంగా 'మా మొదటి ఓటు జనసేనకే' అన్న నినాదంతో ప్రజల్లోకి వెళ్లనున్నట్లు మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు.

## గోసంరక్షణ బాధ్యత భారతీయులందరిది

(మొదటిపేజీ తరువాయి)

సంరక్షించుకోవాల్సిన బాధ్యత భారతీయులందరిపైనా ఉందని టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. గోకులాష్టమి సందర్భంగా గురువారం టీటీడీ ఎస్వీ గోసంరక్షణశాలలో గోకులాష్టమిగోపూజ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా, అలిపిరి వద్దగల సప్తగోప్రదక్షిణ మందిరంలో శ్రీ వేణుగోపాల స్వామివారికి విశేషంగా అభిషేకం చేశారు. గోశాలలో జరిగిన కార్యక్రమంలో ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ గోశాలలో సాహి వాల్ గోసంతతి అభివృద్ధి కోసం చేపడుతున్న చర్యలను గుర్తించి రెండు రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం రూ.40 కోట్ల గ్రాంట్ అందించిందని వెల్లడించారు. టీటీడీకి చెందిన శ్రీ వేంకటేశ్వర గోశాలలో గోకులాష్టమి సందర్భంగా గోపూజ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. టీటీడీ కొన్ని సంవత్సరాలుగా గోసంరక్షణ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తోందని చెప్పారు. గోమాత విశిష్టతను తెలిపేలా అవసరమైన రైతులకు గోవులను దానంగా ఇస్తున్నట్టు చెప్పారు. పూర్వపు రోజుల్లో ప్రతి రైతు ఇంట్లో గోవులు ఉండేవని, గతంలో ఒట్టిపోయిన గోవులను రైతులు గోశాలకు ఇస్తే, వాటిని సంరక్షించేవారని వివరించారు. గతంలో తాను ఛైర్మన్‌గా ఉన్నప్పుడు వందే గోమాతరం పేరుతో అంతర్జాతీయ సదస్సు నిర్వహించామని, ఇద్దరు నోబెల్ గ్రహీతలు కూడా ఇందులో పాల్గొని గో ఉత్పత్తులు మానవాళికి ఏ విధంగా ఉపయోగపడతాయనే విషయంపై చర్చించారని చెప్పారు. ఇలాంటి సదస్సులు మరిన్ని నిర్వహిస్తామన్నారు. ముందుగా టీటీడీ ఛైర్మన్‌కి కళాకారులు కోలాటాలు, పిల్లనగ్రో వులు, భజన బృందాలతో ఘనంగా స్వాగతం పలికారు. గజరాజులకు చెరకు, పండ్లు అందించిన అనంతరం శ్రీ వేణుగోపాల స్వామివారిని ఛైర్మన్ దర్శించుకున్నారు. అక్కడినుంచి గో మందిరానికి చేరుకుని, గోవు, దూడకు శాబద్ధంగా పూజలు నిర్వహించి పూల దండలు వేసి, నూతన వస్త్రాలు సమర్పించారు. దాణా, మేత తినిపించి పాలు సేకరించారు. అనంతరం గోసంరక్షణశాలలో నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర దివ్య మహా మంత్ర యజ్ఞం పూర్ణాహుతి కార్యక్రమంలో ఛైర్మన్ పాల్గొన్నారు. తరువాత శ్రీ వేంకటేశ్వరదివ్య మహామంత్ర లిఖిత జపం పుస్తకాలను స్థూపంలో సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ గో సంరక్షణ కమిటీ సభ్యులు శ్రీ రామ్ సునీల్ రెడ్డి, సివిఎస్ఓ శ్రీ నరసింహ కిషోర్, గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథ రెడ్డి, డిప్యూటీ ఈవో శ్రీమతి శాంతి పాల్గొన్నారు.

## సాగర్ ఆయకట్టు రైతులు వరి పంట వేయొద్దు

(మొదటిపేజీ తరువాయి)

వారాబంది అమలు చేస్తున్నట్లు చెప్పారు. గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా సాగు నీటి సలహా మండల సమావేశం జరిగింది. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంకు మంత్రి అంబటి రాంబాబు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనంతగా తక్కువ వర్షం పడిందని పేర్కొన్నారు. రైతులు అర్ధం చేసుకోని నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంకు ఎమ్మెల్సీ ఏసురత్నం, ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణ రెడ్డి పలువరు ప్రజాప్రతినిధులతో పాటు ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# ఢీలా పడ్డ టమాటా

కర్నూలు, సెప్టెంబర్ 7 (మనం న్యూస్): తెలంగాణలో భారీగా కురుస్తున్న వర్షాల ప్రభావం రాష్ట్రంలో టమాటా ధరలపై పడింది. ఎడతెరిపిలేని వర్షాల కారణంగా హైదరాబాద్లోని మార్కెట్లకు టమాటా చేరడం లేదు. దీంతో టమాటా ధరలు ఒక్కసారిగా తగ్గిపోయాయి. పత్తికొండ మార్కెట్లో కిలో టమాటా రూ. 4 నుంచి 10 రూపాయలు మాత్రమే పలుకుతోంది. ప్యాపిలి మార్కెట్లోనూ టమాటా ధరలు భారీగా పతనమయ్యాయి. కిలో టమాటా రూ.3 మాత్రమే పలుకుతోంది. ధరలు లేకపోవడంతో టమాటాలను రైతులు మార్కెట్కు ఆరుబయటే పారేసి వెళ్లిపోతున్నారు. పచ్చి పంట కావడంతో ఏమీ చేయలేని దుస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టమాటాలను రోడ్లపైనే పారబోస్తూ కన్నీరు పెట్టుకుంటున్నారు. కనీస ధర లేకపోవడంతో డోన్ జాతీయ రహదారిపైనే టమాటాలను ఓ రైతు పారబోశాడు. పారబోసిన టమాటాలను పశువులు తింటున్నాయి. రవాణా ఖర్చులు కూడా రావట్లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పచ్చి పంట అయినందున ఎక్కడా దాచలేమని రైతులు దిగులు పడుతున్నారు. మొన్నటి వరకు కిలో రూ. 200 వరకు పలికిన కిలో టమాటా ఒక్కసారిగా తగ్గిపోయింది. ఇప్పటివరకు ఎన్నో ఆశలతో ఉన్న టమాటా రైతులు.. వర్షాలతో ఒక్కసారిగా పరిస్థితులు మారిపోయాయని చెబుతున్నారు. గత రెండు నెలలుగా ఎగిరెగిరి పడ్డ టమాటా ఇప్పుడిలా ఉల్టా కావడం మళ్లీ హాట్ టాపిక్ అయ్యింది.

## మొగిలి గ్రామపంచాయతీలో సీసీ రోడ్లు ప్రారంభించిన సర్పంచ్, ఉప సర్పంచ్



బంగారుపాలెం, సెప్టెంబర్ 07, మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మేరకు జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి సలహాలు మేరకు. చిత్తూరు జిల్లా బంగారు పాలెం మండలంలోని మొగిలి గ్రామపం చాయతీ పరిధిలో గురువారం మనో హర్ చంద్రశేఖర్ రెడ్డి. వైస్ సర్పంచి అమ్ములు. కుమార్. కృష్ణ మూర్తి. వెంకటరమణ. యోగమూర్తి. త్యాగరాజులు. పలువురు వైఎస్ ఆర్ పార్టీ నాయకులు వారి ఆధ్వర్యంలో సిసి రోడ్లను ప్రారంభించారు. గ్రామంలో భూమి పూజ చేసి ప్రారంభించారు.. గ్రామంలో గొంతుల ఉండడంతో ప్రభుత్వం తరపున సిసి రోడ్లు ప్రారంభిం చామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైయస్సార్ పార్టీ నా యకులు పాల్గొన్నారు

## గోకులాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే చెవిరెడ్డి

- టీటీడీ గోశాలలో జరిగిన గో పూజకు హాజరు



తిరుపతి రూరల్, సెప్టెంబర్ 07, మనం న్యూస్: చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని టీటీడీకి చెందిన శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ శాలలో గురువారం జరిగిన గోకులాష్టమి వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా గోశాలలోని గోవులకు జరిపిన పూజా కార్యక్రమంలో పాల్గొని గోమాతకు ప్రసాదం అందించారు. అనంతరం గోశాలలోని వేణుగోపాల స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రతి ఏటా శ్రీక్రిష్ట జన్మాష్టమి పర్వదినాన గోశాలలో నిర్వహించే వేడుకలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి హాజరై గోపూజ చేయడం ఆనవాయితీ. ఈ క్రమంలో ఆయన గోశాలకు చేరుకోగానే డైరెక్టర్ డాక్టర్ హరినాథరెడ్డితో పాటు ఇతర టీటీడీ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గోపూజ, స్వామి దర్శన ఏర్పాట్లు చేయించి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం ఎమ్మెల్యే చెవిరెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గ ప్రజలతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలు అందరికీ శ్రీక్రిష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. దేవదేవుడైన శ్రీనివాసుని దశావతారాల్లో ఒక్కటైన శ్రీక్రిష్ణుని చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించినట్టు ఆయన వెల్లడించారు.

## తుమ్మలగుంట.. శ్రీ కల్యాణ వెంకన్న ఆలయంలో వైభవంగా ఉట్లోత్సవం

- ఉట్లోత్సవంను ప్రారంభించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి
- సరదాగా పిల్లలను ప్రోత్సహించిన తుడా ఛైర్మన్
- ఉట్టి కొట్టేందుకు పోటీ పడ్డ వేద పాఠశాల పిల్లలు



తిరుపతి రూరల్, సెప్టెంబర్ 07, మనం న్యూస్: తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద జరిగే శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా గురువారం ఉట్లోత్సవం వైభవంగా జరిగింది. ముందుగా స్వామి వారి గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆలయం ముందు ఉట్టి కట్టి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉట్టికొట్టే కార్య క్రమంలో వేద పాఠశాల పిల్లలతో పాటు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ ఉత్సవాల్లో స్వామి వారి భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి ఏడాది కృష్ణాష్టమికి ఆలయం వద్ద ఉట్లోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.సందడే.. సందడి....తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద జరిగిన ఉట్లోత్సవంకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. వేద పాఠశాల పిల్లలతో పాటు గ్రామానికి చెందిన యువకులు ఉట్టి కొట్టేందుకు పోటీ పడగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలు వారిని ప్రోత్సహిస్తూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మల్లేశ్వరస్వామి పనులను పరిశీలిస్తున్న రెస్కో ఛైర్మన్



కుప్పం, సెప్టెంబర్ 07, మనం న్యూస్: గుడుపల్లి మం డలం సంగనపల్లి పంచాయతీకి చెందిన మూడు రాష్ట్రాల కూడలిలో ఎంతో ప్రసిద్ధి గాంచిన మల్లప్ప కొండపైన 11వ తేది సోమవారం నుండి 13వ తేది బుధవారం వరకు జరుగు శ్రీ.మల్లేశ్వర స్వామి కుంభాబిశేకానికి రానున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గౌరవ మంత్రివర్యులు శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రానున్న సందర్భంగా మల్లేశ్వర స్వామి ఆలయ పనులను పర్యవేక్షించిన సెందిల్ కుమార్ రేస్కో కుప్పం జెడ్పిటిసి కృష్ణమూర్తి, సంగనపల్లి సర్పంచ్ అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రేపటికి జగనన్న ఆరోగ్య సురక్ష షెడ్యూల్ సిద్ధం కావాలి

- జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపెయిన్ ఈనెల 15 నుండి ప్రారంభం
- జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు సెప్టెంబర్ 30 నుండి ప్రారంభం
- మెరుగైన ప్రజారోగ్యమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం
- కలెక్టర్






తిరుపతి టౌన్, సెప్టెంబర్ 07, మనం న్యూస్: ప్రజల మెరుగైన ఆరోగ్యమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందని అందరు అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి అన్నారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ నుండి కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు శ్రీహరి, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారులు జయలక్ష్మి, జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారులు సుశీల దేవి, జిల్లా విద్యా శాఖాధికారి శేఖర్ తదితర సంబంధిత అధికారులతో కలిసి జిల్లాలోని అందరు ఆర్డీఓ లు, ఎంపిడిఓ లు, తాసిల్దార్లు, ఎంఈఓలు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజు 7న సాయంత్రం రాష్ట్ర అధికారులచే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలుపై, సంబంధిత అధికారుల బాధ్యతల పై శిక్షణ ఉంటుందని హాజరు కావాలని సూచించారు. ఈ నెల 15 న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం క్యాంపెయిన్ ప్రారంభం అవుతుందని, వాలంటీర్లు క్షేత్రస్థాయిలో వారి పరిధిలోని గృహ సందర్శన చేసి ప్రజలకు ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించి యాప్ నందు ఆరోగ్య వివరాలు నమోదు చేసి, ఏఎన్ఎం, సిహెచ్‌సీ వైద్య అధికారుల సందర్శన తేదీలను వారికి తెలియ చేసి, ఈ నెల నాటికి ఆరోగ్య సురక్ష బ్రోచర్ అందించడం జరుగుతుంది అని అన్నారు, జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపెయిన్ తేదీలు తదితర వివరాలు వాలంటీర్లు తెలిపేలా ఉండాలని, ఈ నెల 16 నుండి ఏఎన్ఎంలు గృహ సందర్శనలో అవసరమైన వారికి పరీక్షలు నిర్వహించి రిపోర్టులు వైద్య శిబిరాల నాటికి డాక్టర్ల కు అందుబాటులో ఉండేలా సిద్ధం చేయాలని, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వైద్య శిబిరాలు క్షేత్ర స్థాయిలో ఈ నెల సెప్టెంబర్ 30 నుండి ప్రారంభం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి వివిధ కమిటీలతో పాటు ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ నుంచి ప్రత్యేక డాక్టర్లు, ఆరోగ్యశ్రీకి సంబంధించిన డాక్టర్లు కూడా పాల్గొంటారని, ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు మూత్ర, రక్త పరీక్షలు మరియు లాంటి పరీక్షలు నిర్వహించి వారికి కావాల్సిన వైద్య సహాయంతో పాటు మందులు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యం వ్యాధులను ముందుగానే గుర్తించి వాటికి మెడికల్ క్యాంపులు నిర్వహించి చికిత్స అందించడం, అవసరమైతే రెఫరల్ హాస్పిటల్ కు పంపి ఆరోగ్యశ్రీ అనుసంధానం చేయడం ద్వారా ప్రజల మెరుగైన ఆరోగ్యం కొరకే అని అన్నారు. ఈ కార్యక్రమానికి విస్తృత ప్రచారం క్షేత్రస్థాయిలో కల్పించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమం మార్గదర్శకాలు పంపడం జరిగిందని దాని మేరకు జిల్లాలలో మండల, మునిసిపాలిటీ వారీగా రేపటికల్లా ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు రేపటికళ్ళా షెడ్యూల్ ఏర్పాటుతో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మార్గదర్శకాలు అనుసరించి ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే శిక్షణ కార్యక్రమాలు ఈ నెల 12 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు, తాసిల్దార్లు, డాక్టర్లు, సిడిపిఓ లతో కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదేవిధంగా జిల్లా స్థాయిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి,డి సి హెచ్ ఎస్, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా అధికారి మరియు వైయస్సార్ ఆరోగ్యశ్రీ అధికారులతో కమిటీ ఏర్పాటు ఉంటుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఎం హెచ్ ఓ శ్రీహరి, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిని జయలక్ష్మి, డీఈవో వి శేఖర్, డిపిఎంఓ శ్రీనివాసులు, జిల్లా ఆరోగ్యశ్రీ సమన్వయకర్త రాజశేఖర్ రెడ్డి జిల్లా గ్రామ వార్డు సచివాలయ అధికారిని సుశీల దేవి పాల్గొన్నారు.

## నడకదారి భక్తులకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

- భక్తుల భద్రత విషయంలో రాజీ లేదు
- ఆపరేషన్ చిరుత కొనసాతుంది
- ఐదు చిరుతలను బంధించిన అటవీ శాఖ సిబ్బందిని అభినందించిన టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి





తిరుమల, సెప్టెంబర్ 07, మనం న్యూస్: అలిపిరి, శ్రీవారి మెట్టు నడక మార్గాల్లో వెళ్లే భక్తులకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు, భక్తుల భద్రత విషయంలో రాజీ పడేది లేదని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చెప్పారు. తిరుమల మొదటి ఘాట్ రోడ్డు ఏడవ మైలు శ్రీ నరసింహస్వామి ఆలయం సమీపంలో అటవీ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన బోనులో చిక్కిన చిరుతను గురువారం ఛైర్మన్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ,రాత్రి పన్నెండు ఒంటి గంట మధ్య ఈ ప్రాంతంలో అటవీ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన బోనులో మరో చిరుత చిక్కిందన్నారు. రెండు నెలల్లో చిక్కిన ఐదవ చిరుత అన్ని తెలిపారు. ప్రయాణికుల భద్రత విషయంలో భక్తుల క్షేమం విషయంలో, వారి సౌలభ్యం కోసం టీటీడీ ఎంత పటిష్టమైన చర్యలు తీసుకుంటుందో చెప్పడానికి ఇదొక ఉదాహరణ మాత్రమే అన్నారు. అటవీశాఖ అధికారుల సహకారంతో, దాదాపు 300 మంది అటవీ సిబ్బంది నిరంతర పర్యవేక్షణలో అలుపెరగకుండా ఆపరేషన్ చిరుత కొనసాగుతుందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా టీటీడీ ఈవో ధర్మారెడ్డి నేతృత్వంలో నిరంతర కృషి జరుగుతోందని చెప్పారు. ఈ కారణంగానే ఐదవ చిరుతను ఈ రోజున పట్టుకోవడం జరిగిందన్నారు. ఇప్పటివరకు ఇద్దరు పిల్లలు చిరుత పులి దాడికి గురైతే, అందులో ఒక పాప మరణించినట్లు తెలిపారు. ఆ తర్వాత మరింత అప్రమత్తతో నడక దారిలో నడుస్తున్న భక్తులను గుంపులు గుంపులుగా ప్రయాణించమని, వారితో పాటు తోడుగా భద్రత సిబ్బందిని పంపి, ధైర్యాన్ని నింపే ఏర్పాట్లు చేసామన్నారు. మధ్యాహ్నం రెండు గంటల వరకు మాత్రమే చిన్న పిల్లలు నడిచేందుకు అనుమతిస్తున్నామని తెలిపారు. భక్తులలో ఆత్మస్థైర్యాన్ని నింపడం కోసం నిన్నటి నుంచి చేతి కర్రలు కూడా ఇవ్వడం ప్రారంభించామన్నారు. భక్తులకు భద్రతా సిబ్బంది తోడుగా ఇచ్చి, అదనపు భద్రత కల్పిస్తూనే అదనంగా కర్రలు ఇస్తున్నట్లు చెప్పారు. భక్తుల భద్రత విషయంలో టీటీడీ ఎంతో బాధ్యతాయుతంగా పనిచేస్తుందనడానికి ఇది ఒక ఉదాహరణ అన్నారు. ఆపరేషన్ చిరుత నిరంతరాయంగా కొనసాగుతుందని వివరించారు. ఛైర్మన్ వెంట జేఈవో వీరబ్రహ్మం, టీటీడీ డీఎఫ్ఓ శ్రీనివాసులు, అటవీశాఖ డీఎఫ్ఓ సతీష్ రెడ్డి, విజివో బాలి రెడ్డి, ఏవీఎస్వో సతీష్, ఇతర అధికారులు ఉన్నారు.

## పారదర్శకమైన లోపాలు లేని ఓటర్ల జాబితా లక్ష్యం

- జిల్లా కలెక్టర్



తిరుపతిటౌన్, సెప్టెంబర్ 07, మనం న్యూస్: పారదర్శకమైన లోపాలు లేని ఓటర్ల జాబితా లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని వివిధ రాజకీయ పార్టీల నాయకులకు జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లో ఎస్.ఎస్.ఆర్ -2024 పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎనిమిదవ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారదర్శక ఓటర్ల జాబితా తయారు లక్ష్యంగా అందరూ సహకరించాలని, క్లైమ్స్ అందిన వాటికి తొలగింపుల విషయంలో నోటీసులు ఇచ్చి నిర్ధారణ అనంతరం రికార్డు ఫైల్ చేసి అనంతరం ఇఆర్ఓ తొలగింపులు చేపట్టనున్నారని అన్నారు. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గత ఎస్ ఎస్ ఆర్ నుండి నేటి వరకు తొలగించిన ఓటర్ల జాబితాలో పరిశీలన చేపట్టడం జరిగిందనీ, ప్రతి బి.ఎల్.ఓ. రిజిస్టర్ నిర్వహించాలని పారదర్శక ఓటర్ల జాబితా లక్ష్యంగా అధికారులు పనిచేయాలని, సహకరించాలని సూచించారు.అన్ని రాజకీయ పార్టీ నాయకుల అభిప్రాయాలు, రెప్రజెంటేషన్లు పరిగణలోకి తీసుకుని ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు తుది ఓటర్ జాబితా తయారు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇంటింటి ఓటర్ల వెరిఫికేషన్ నేటివరకు రిపోర్టు మేరకు జిల్లాలో 28 ఆగస్టు 2023 నాటికి 17,32,448 ఓటర్లు నమోదు కాగా నేటి వరకు ఓటర్ల వెరిఫికేషన్ 99.70% పూర్తయిందని తెలిపారు. సెప్టెంబర్ 6 నాటికి 6,7,8 ఫారం లకు సంబంధించి చాలా మేరకు వెరిపికేషన్ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. 9,10,11 దీ ఫారాలు అన్ని రాజకీయ పార్టీ నాయకులకు హార్డ్ కాపీలను, వారి మెయిల్ కు సాఫ్ట్ కాపీని పంపించాలని ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. ఎలాంటి తప్పులు లేని ఓటర్ జాబితా తయారీకి అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని సూచించారు. ఎక్కడైనా ఫారం 7లో రెండు శాతం కన్నా ఎక్కువ మార్పులు ఉంటే ఈ ఆర్ ఓ లు స్వయంగా పరిశీలించాల్సి ఉంటుందని, ఫారం 6 లో నాలుగు శాతం కన్నా ఎక్కువ ఉన్నచో ఏఈఆర్ఓలు స్వయంగా పరిశీలించాల్సి ఉంటుందని తెలిపారు. క్లైమ్స్ అండ్ అబ్జెక్షన్స్ పై పూర్తి బాధ్యత ఏఈఆర్వోలదే అని గుర్తెరిగి జాగ్రత్తగా పరిశీలించి చర్యలు చేపట్టాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియ రానున్న సెప్టెంబర్ 29వరకు ఉంటుందని 2 కిమీ పరిధి , 1400 ఓటర్ల కన్నా ఎక్కువ వుంటే మరో పోలింగ్ కేంద్రం ఏర్పాటు, మర్జింగ్ వంటి ప్రక్రియ జరగనున్నదని జాబితా తయారు కావాలని వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరిన సమాచారాన్ని ఎఇఆర్ఓ లు అందించేలా వుండాలని అన్నారు. అలాగే ప్రతి పిర్యాదు సమగ్రంగా పరిశీలించి తగు చర్యలు చేపట్టనున్నామని అన్నారు. ముసాయిదా ఓటర్ జాబితా ప్రచురితం అయ్యే నాటికి సున్నా ఓటర్లు, ఒకే ఇంటి నంబర్ పై పదిమందికి పైన ఓటర్ లాంటివి ఉండరాదని, ఎలాంటి పొరపాట్లు లేకుండా ముసాయిదా ఓటర్ జాబితా తయారవ్వాలి అని సూచించారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్సీపీ ప్రతినిధిగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల మేరకు అసలైన ఓటర్లు కాకుండా బోగస్ ఓటర్లు ఉన్నారనిపిస్తే పార్టీలకు అతీతంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమీక్షలో రాజకీయ పార్టీల ప్రతి నిధులు టిడిపి నుండి పులివర్తి సుధ, మానోహరాచారి, బిజెపి నుండి వరప్రసాద్ ఇండియన్ కాంగ్రెస్ నుండి రవి, ఎలక్షన్స్ సూపరిండెంట్ సురేష్, ఏఈఆర్ఓలు శిరీషా, వెంకటరమణ, ఎన్నికల తహశీల్దార్ సురేష్ , డి.టి లు కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

## మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి

- పిలిస్తే పలుకుతా..
- అన్నివేళలా అందుబాటులో ఉంటా

కుప్పం, సెప్టెంబర్ 7, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటీకి సంబంధించి 8 వార్డు పలార్ల పల్లిలో గడప గడప కార్యక్రమం జరిగింది ప్రజల కష్టసుఖాలు తెలుసుకునేందుకే గడప గడపకు మన ప్రభుత్వం రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాల అమలు చేస్తుందని ఎమ్మెల్సీ భరత్ అన్నారూ పలార్ల పల్లి లోఎమ్మెల్సీ భరత్ కు అపూర్వ స్వాగతం పలికారు. పిలిస్తే పలుకుతా.. ప్రధానంగా మున్సిపాలి టీ పరిధిలో ఎమ్మెల్సీ భరత్ ప్రజలను పేరుపేరునా ఆప్యాయంగా పలకరి స్తూ వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత వారి కుటుంబాలకు ఏమేరకు లబ్ధి చేకూరిందని వివరిస్తూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజలు అండగా ఉండి ఆశీర్వదించాలంటూ విజ్ఞప్తి చేస్తున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో సైతం జగనన్న సంక్షేమ పాలనకు మద్దతు పలకాలని అదేవిధంగా కుప్పంలో పోటీ చేస్తున్న తనకు అండగా ఉండి ఆశీర్వదించాలంటూ విజ్ఞప్తి చేస్తుండగా ప్రజల నుండి సైతం మంచి స్పందన వస్తోంది. స్థానికంగా ప్రజల నుండి వచ్చే చిన్న చిన్న సమస్యలను అక్కడే అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీంతో కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని వైసీపీ శ్రేణులు సైతం మరింత ఉత్సాహంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు.

## నేడు తిరుపతిలో సిపిఐ ర్యాలీ బహిరంగ సభ

- హాజరు కానున్న జాతీయ, రాష్ట్ర నాయకులు
- భారీ ఏర్పాట్లు



తిరుపతి, సెప్టెంబర్ 07, మనం న్యూస్: కేంద్ర,రాష్ట్ర ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజా చైతన్యం కోసం, ప్రజా సమస్యలే ప్రధాన అజెండాగా సీపీఐ నిర్వహిస్తున్న బస్సుయాత్రకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. శుక్రవారం బస్సు యాత్ర ముగింపు ర్యాలీ, బహిరంగ సభ తి రుపతిలో జరగనుంది. మధ్యాహ్నం 2 గంటలకు బాలాజీ కాలనీ నుం డి భారీ ప్రదర్శన ప్రారంభం కానుంది. సాయంత్రం మూడు గంటలకు నెహ్రూ మున్సిపల్ హై స్కూల్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ జరుగు తుంది. ఈ కార్యక్రమానికి తిరుపతి నగరంలో భారీ ఏర్పాట్లు చేశారు. ర్యాలీ జరిగే ప్రధాన రహదారులు కూడళ్లలో పార్టీ కటౌట్లు, బ్యానర్లతో అలంకరించారు. నగరం మొత్తం సిపిఐ తోరణాలతో ఎరుపెక్కించారు. సభా ప్రాంగణంలో వేదిక, వద్ద చలువ పందిళ్ళు, కుర్చీలు ఏర్పాటు చేశా రు. బహిరంగ సభకు వచ్చే కార్యకర్తలకు భోజనాలు, తాగునీరు వంటివి ఏర్పాటు చేశారు. శుక్రవారం జరిగే ముగింపు సభకు ముఖ్య అతి థులుగా సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, కార్యదర్శులు నారాయణ, సీపీఐ పార్లమెంట్ సభ్యులు వినయ్ విశ్వం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామ కృష్ణ తదితరులు హాజరు కానున్నారు. ఈ భారీ బహిరంగ సభ రాష్ట్ర నలు వైపుల నుండి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరు కానున్నారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి ఏర్పాట్లను పార్టీ నాయకులు గురువారం పరిశీ లించారు. ఏర్పాట్లను పరిశీలించిన వారిలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. హరినాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు, జిల్లా కార్యదర్శి మురళి, నగర కార్యదర్శి విశ్వనాథ్, కార్యవర్గ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు వున్నారు.

## తిరుమలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి



తిరుమల, సెప్టెంబర్ 7, మనం న్యూస్: తిరుమలలో గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. గోగర్భం డ్యామ్ చెంతగల ఉద్యానవనంలో కాళీయమర్ధనుడు అయిన శ్రీకృష్ణునికి ఉదయం పంచాభి షేకాలు చేశారు. అనంతరం అక్కడ ఉట్లోత్సం నిర్వహించారు. ఆ తరువాత ప్రసాద వితరణ జరిగింది. ఉద్యానవన విభాగం డెప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, విజివో బాలి రెడ్డి దంపతులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. శ్రీవారి ఆలయంలోని బంగారు వాకిలి వద్ద రాత్రి 8 నుండి 10 గంటల నడుమ శ్రీ ఉగ్ర శ్రీనివాసమూర్తి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లు, శ్రీకృష్ణస్వామివారికి ఏకాంతంగా తిరుమంజనం, ద్వాదశ ఆరాధన నిర్వహిస్తారు. అనంతరం ప్రబంధ శాత్తుమొర, గోకులాష్టమి ఆస్థానం ఘనంగా చేపడతారు. కాగా, శుక్రవారం తిరుమలలో సాయంత్రం 4 నుండి రాత్రి 8 గంటల మధ్య అత్యంత వైభవంగా ఉట్లోత్సవం నిర్వహిస్తారు. శ్రీ మలయప్పస్వామివారు బంగారు తిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామివారు మరో తిరుచ్చిపై తిరుమాడ వీధులలో ఊరేగుతూ ఈ ఉట్లోత్సవాన్ని తిలకిస్తారు. ఈ కారణంగా ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

# సూక్ష్మపోషక లోపాలతో తగ్గుతున్న పంట దిగుబడులు

చిన్నగొట్టిగల్లు, సెప్టెంబర్ 7, మనం న్యూస్ : సాగులో రైతులు సరియైన రీతిలో ఎరువులు వాడకపోవడంతో భూములలో సూక్ష్మ పోషకాల లోపాలు అధికమై, పంట దిగుబడులు తగ్గుతున్నాయని, తిరుపతి జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం ఏడిఏ భాస్కరయ్య తెలిపారు. చిన్నగొట్టిగల్లు మండల కేంద్రంలో 'ఆత్మ' పథకంలో ఆయన సమగ్ర ఎరువుల వినియోగంపై రైతులకు శిక్షణ ఇచ్చారు. పొలాలకు, సేంద్రియ ఎరువులను తగ్గించి, అధికంగా రసాయన ఎరువుల వాడకం వలన సూక్ష్మ పోషక లోపాలు ఎక్కువైనాయని చెప్పారు. అవసరానికి మించి కాంప్లెక్స్ ఎరువుల వాడకంతో భూములలో బాస్వరం నిలవలు పెరిగి, జింక్ సూక్ష్మ పోషకం పంటలకు అందడం లేదని వివరించారు. కూరగాయలు, పూల తోటలకు రైతులు డ్రిప్ లో అధికంగా వాడే రసాయన ఎరువులు కూడా ఈ సమస్యను పెంచుతున్నాయని తెలిపారు. సూక్ష్మ పోషక లోపాలు, పంట దిగుబడులనే కాకుండా పంట నాణ్యతను తగ్గించి, రైతుకు స రైన ధర లేకుండా చేస్తుందని చెప్పారు. మండలంలో జింకు, బోరాన్, కాల్షియం, ఇనుము వంటి సూక్ష్మ పోషక లోపాలు ఎక్కువగా కనిపిస్తున్నదని తెలిపారు. పంటమార్పిడి చేయడం, పచ్చిరొట్ట, పశువుల ఎరువు అధికంగా వేయడం ద్వారా ఈ సమస్యను తగ్గించవచ్చునని తెలిపారు. సూక్ష్మ పోషక ఎరువులను భూమిలో వేయడం కంటే పంటపై స్ప్రే చేయడం ద్వారా మంచి ఫలితంముంటుందని చెప్పారు. ఈ ఎరువులను ధర విషయంలో రైతులు రాజీపడక, నాణ్యతకు పేరున్న సంస్థ ఎరువులనే వాడాలని కోరారు.జిల్లా వనరుల కేంద్రం ఏఓ వేణుగోపాలరావు వరి, కూరగాయ పంటలలో చేపట్టవలసిన సమగ్ర ఎరువుల వినియోగం గురించి వివరించారు. మండల వ్యవసాయ అధికారి ధనలక్ష్మి, వ్యవసాయ శాఖ రైతులకు అందిస్తున్న సేవల గురించి వివరించి, వాటిని వినియోగించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రైతులతో పాటు ఆర్బి కేల విస్తరణ సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జయంతి వేడుకలు



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 7, మనం న్యూస్ : ఆది గురువు జగద్గురు అయిన శ్రీకృష్ణుని జన్మదినం సందర్భంగా శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంబాకం ముని కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వీట్లు పంచిపెట్టి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు మునికృష్ణారెడ్డి మాట్లాడుతూ అష్టమి తిది రోహిణీ నక్షత్రం నాడు జన్మించిన శ్రీకృష్ణుడు ప్రపంచానికి మహత్తరమైన భగవద్గీతను అందించారని భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జయంతి నాడు వ్రతం ఆచరిస్తే గోదానం చేసిన ఫలితం కురుక్షేత్రములో సువర్ణ దానం చేసిన ఫలం దక్కుతుందని బ్రహ్మాండ పురాణం లో ఉందన్నారు. కలియుగంలో కల్మషాలను హరించి పుణ్యాలను ప్రసాదించే పర్వదినం ఇదని కూడా వివరించే ఉంది దుష్టశిక్షణ శిష్టరక్షణ అన్న గీత ఉపదేశంతో మానవాళికి దిశానిర్దేశం చేశారు. శ్రీకృష్ణ భగవాన్ వాసుడు మహాభారత యుద్ధాన్ని ముందుండి నడిపించిన మార్గదర్శి అయ్యారని ద్వాపరయుగంలో జన్మించిన శ్రీకృష్ణుడు నేటి కలియుగానికి ఆదర్శంగా నిలుస్తున్నారు అందుకే ఆయనను అందరూ ఇష్ట దైవంగా కొలుస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సున్నపు లక్ష్మీపతి రెడ్డి, మప్పేటి కళ్యాణ్ కుమార్ రెడ్డి, శ్రీకాళహస్తి మాజీ పాలకమండలి సభ్యులు అత్యంజేరి ,బాలాజీ, శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు రమణ, గంధం చంద్ర, కాకి హరి, శేఖర్, మహిళా విలేకరులు యాసీన్, చాన్ బేగం, వన్ని రెడ్డి జాగృతి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి చింతకాయల సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు శివారెడ్డి, పుదురు శ్రీనివాసులు రెడ్డి, ఎం ఆర్ సి పట్టణ అధ్యక్షులు ఈర్ల రాజా, మనోహర్, యతీష్ పాల్గొన్నారు.

## అక్రమ మద్యాన్ని విక్రయిస్తున్న వాలంటీర్లు

- వైసీపీ నేత అండదండలు
- 12 మద్యం బాక్సులు స్వాధీనం
- ముగ్గురు అరెస్ట్



మదనపల్లె క్రైమ్, సెప్టెంబర్ 7, మనం న్యూస్ : అక్మంగా కర్నాటక మద్యాన్ని విక్రయిస్తున్న ముగ్గురు వాలంటీర్లను గురువారం ఎస్ఈబీ పోలీసులు అరెస్టు చేశారు. వారివద్ద నుంచి 12 కర్నాటక మద్యం బాక్సులను స్వాధీనం చేసుకున్నారు. వీరికి వైసీపీ నేత అండదండలు పుష్కలంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఎస్ఈబీ సీఐ శ్రీహరిరెడ్డి తెలిపిన వివరాల మేరకు.. కురబలకోట మండల ఎంపీపీ దస్తగిరి ప్రధాన అనుచరులగా పేరు పొందిన వైసిపి వాలింటిర్లు సందీప్, అమ్మాజీ లతో పాటు మరో వాలింటిర్ కర్ణాటక మద్యాన్ని విక్రయిస్తున్నట్లు పక్కా సమాచారం వచ్చింది. దీంతో అంగళ్ళు లోని ఎంపీపీ దస్తగిరి నివాసం ప్రక్కనే అమ్ముతున్న ఆ ముగ్గురు వాలంటీర్ల వద్ద నుండి 12 బాక్సుల కర్నాటక మద్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సెబ్ అధికారి శ్రీహరి రెడ్డి తెలిపారు. ఎంపీపీ దస్తగిరి నియో జకవర్గ ముఖ్య నాయకుడి నుండి పలుమార్లు తనకు ఫోన్ కాల్స్ వచ్చినా ఏ మాత్రం ఒత్తిడికి లోను కాకుండా నేరం చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు సెబ్ అధికారి శ్రీహరి రెడ్డి తెలిపారు. మండలంలోని ప్రతి ఒక గ్రామ వాలింటిర్ కు ఎంపీపీ దస్తగిరి అండదండలు ఉన్నాయని మమ్మల్ని మాత్రం దస్తగిరి బలి చేసారని పట్టుబడిన వాలింటీర్లు అధికారి శ్రీహరిరెడ్డి కి చెప్పినట్లు సమాచారం. వైసీపీ కి చెందిన ఎంపీపీ అయినా.. మరే ఇతర నాయకుడైనా. మరి ఎంతటి వారైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించే ప్రసక్తే లేదని సిఐ శ్రీహరిరెడ్డి స్పష్టం చేశారు.

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- మునిసిపల్ చైర్మన్ సుదీర్



కుప్పం, సెప్టెంబర్ 7, మనం న్యూస్ : కుప్పం మున్సిపాలిటీ సంబంధించి జిల్లా ఎమ్మెల్సీ శ్రీ భరత్ చేపడుతున్న గడపగడపకు కార్యక్రమం రేపు అనగా 8 వతేది శుక్రవారం మున్సిపాలిటీ గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలోని 16 వ 17 వ వార్డు లో రేపు ఉదయం 7.00 గంటలకు నేతాజీ రోడ్డు ఆంజనేయ స్వామి దేవాలయందగ్గర పూజ కార్యక్రమం చేసి కార్యక్రమం ప్రారంభమవుతుంది, మున్సిపల్ చైర్మన్ , మరియు వైస్ చైర్మన్ వార్డ్ కౌన్సిలర్ గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుంది మున్సిపాలిటీకి లోని,మరియు నియోజకవర్గం లోని స్టేట్ చైర్మన్ , రెస్కో చైర్మన్ , ఏఎంసి చైర్మన్ వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జ్ లు నాలుగు మండలాల కన్వీనర్లు,ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైఎస్ ఎంపీపీలు, వార్డు కౌన్సిలర్లు,వార్డు ఇంచార్జి, స్టేట్ డైరెక్టర్లు,టౌన్ బ్యాంక్ చైర్మన్ , పిఎసిఎస్ చైర్మన్ , మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, మరియు అడ్వైజరీ కమిటీ మెంబర్లు, మైనారిటీ అధ్యక్షులు, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, ఆంజనేయ గుడి చైర్మన్ , షాది మహల్ చైర్మన్, అధికార ప్రతినిధి , మైనారిటీ యూత్ ప్రెసిడెంట్లు, యూత్ వైస్ ప్రెసిడెంట్లు,వక్స బోర్డ్ సభ్యులు,బిఎస్ఎన్ఎల్ కమిటీ మెంబర్స్, వివిధ మాజీ చైర్మన్లు,మున్సిపాలిటీ కో కన్వీనర్, మహిళా పార్టీ అధ్యక్షురాలు మరియు మైనార్టీ విభాగ పార్టీ అధ్యక్షురాలు, కుప్పం బిల్డింగ్స్ సొసైటీ చైర్మన్ ,మున్సిపల్ ప్రచార కార్యదర్శి, వివిధ శాఖల మాజీ చైర్మన్లు, నూతనంగా వేసిన మున్సిపాలిటీ వార్డు కమిటీ మెంబర్లు, పార్టీ ప్రెసిడెంట్లు, మహిళా పార్టీ ప్రెసిడెంట్లు, నూతనంగా ఎన్నుకోబడిన సచివాలయ కన్వీనర్లు, మరియు గృహ సారథులు, బూత్ కన్వీనర్లు, బూత్ కమిటీ మెంబర్లు, మున్సిపల్ ప్రచార కార్యదర్శి, వక్స్ బోర్డ్ డైరెక్టర్ లు, యూత్ ప్రెసిడెంట్లు, యూత్ వైస్ ప్రెసిడెంట్లు, వివిధ మాజీ చైర్మన్లు, సోషల్ మీడియా కన్వీనర్లు, విద్యార్థి విభాగ అధ్యక్షులు, సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని మునిసిపల్ చైర్మన్ సుదీర్ తెలిపారు.

## ఆటో డ్రైవర్ హత్య కేసులో ఐదుగురు నిందితుల అరెస్ట్



పీలేరు, సెప్టెంబర్ 7, మనం న్యూస్: పీలేరు అర్బన్ సీఐ మోహన్ రెడ్డి కథనం మేరకు ఆగస్టు 31 తారీఖున ఉదయం 8:30 -9 గంటల మధ్యలో పీలేరు మండలం బాలికలు ఉన్నత పాఠశాల కోటపల్లి ముందర జరిగిన హత్య నిందితులను అరెస్టు చేయడం జరిగిందని గురువారం సిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హత్య జరిగిన దినమున ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉన్న సుధాకర్ తన కుమార్తెను స్కూలు యందు విడిచి పెట్టుటకు గాను తన ఆటోలో తీసుకుని వెళ్లి స్కూలు ముందర దించి తిరుగు ప్రయాణంలో ఉండగా అక్కడ గుర్తు తెలియని వ్యక్తులు ఆటోని బస్టాండ్ దగ్గర వదలమని కోరగా డ్రైవర్ అయిన కొవ్వూరు సుధాకర్ అంగీకరించి వారిని ఆటోలో కూర్చోమని చెప్పగా అప్పుడు గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు వెనుక వైపున కూర్చున్నట్టు నటించి సుధాకర్ భుజం మీదచెరొక సూదితో పొడిచి వెళ్ళిపోయినారు కొద్ది సమయంలోపల సుధాకర్ మరణించాడు తర్వాత మృతిని అక్క అయిన అరుణ తన ఫిర్యాదులో తమ్ముడు మరణం వెనుక కిషోర్ అనే వ్యక్తి హస్తం ఉందని అనుమానం వ్యక్తం చేసి ఆమె ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి కొని విచారణ చేయగా కిషోర్ ను తనదైన శైలిలో విచారించగా కిషోర్ నేరం ఒప్పుకొన్నాడు గురువారం తిరుపతికి చెందిన కాకి ఉమా ప్రసాద్ మొద్దు జీవ చందు 22 సంవత్సరాలు పల్లిపట్టు సునీల్ కుమార్ పులుసుమని సతీష్ అయిదుగురు నిందితులను అరెస్ట్ చేసి వారిని రిమాండ్ కు పంపడం జరిగిందని వారి వద్ద నుండి రెండు సూదులు కలిగిన సిరంజులు ఒక కత్తి రెండు చర్వానీలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని హత్యలో సంబంధం ఉన్న మరికొందరిని త్వరలో పట్టుకుంటామని అర్బన్ సీఐ మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు నరసింహుడు జీవీ రమణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ ప్రపంచం అంతా ఒకే కుటుంబం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7, (మనం న్యూస్): ఢిల్లీలో జీ20 సమ్మిట్‌కు సర్వం సిద్ధమైంది. ఈ క్రమంలో జి20 ప్రెసిడెన్సీ ఏర్పాట్లపై, మానవ- కేంద్రీకత ప్రపంచీకరణను మరింత ముందుకు తీసుకెళ్లడానికి సామూహిక స్ఫూర్తిని అందించేందుకు ఏం చేశామనే విషయంపై భారత ప్రధాని నరేంద్ర మోడీ కీలక విషయాలను తన కాలమ్‌లో రాసుకొచ్చారు. 'వసుధైక కుటుంబం'- ఈ రెండు పదాలు లోతైన తత్వాన్ని కలిగి ఉంటాయి. అంటే 'ఈ ప్రపంచం అంతా ఒకే కుటుంబం.' ఇది ఒక సార్వత్రిక కుటుంబంగా పురోగమించడానికి సరిహద్దులు, భాషలు, భావజాలాలను అధిగమించడానికి స్ఫూర్తినిచ్చే సమగ్ర ఆలోచన. భారతదేశం జీ20 అధ్యక్షత వహిస్తున్న సమయంలో, ఇది మానవ-కేంద్రీకత అభివృద్ధికి పిలుపుగా మార్చారు. ఒకే భూమిగా మనమందరం కలిసి మన గ్రహాన్ని పరిరక్షించుకుంటున్నాం. కుటుంబంగా అభివృద్ధి కోసం ఒకరికొకరు తోడ్పాటునందిస్తున్నాం. మనమందరం ఉమ్మడి భవిష్యత్తు వైపు కలిసి కదులుతున్నాం అంటూ చెప్పుకొచ్చారు. 'కరోనా తర్వాత ప్రపంచంలోని దేశాల పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అంటువ్యాధికి ముందు కాలం నుంచి చాలా భిన్నంగా ఉంటుంది. ఈ మార్పులలో ముఖ్యంగా మూడు అంశాలను చెప్పుకోవాలి. మొదటి మార్పు ప్రపంచం, రెండోది ప్రజల-కేంద్రీకత దక్పథానికి మారవలసిన అవసరాన్ని పెంచడం. మూడవ మార్పు ఏమిటంటే, ప్రపంచ సంస్థలలో సంస్కరణల ద్వారా బహుపాక్షికతను ప్రోత్సహించాలనే సామూహిక కోరిక ఉంది. ఈ మార్పులన్నింటిలో మా జీ20 ప్రెసిడెన్సీ ఉత్ప్రేరక పాత్ర పోషించింది' అంటూ తెలిపారు. డిసెంబర్ 2022లో మేం ఇండోనేషియా నుంచి అధ్యక్ష పదవిని చేపట్టినప్పుడు, జీ20 ఆలోచనా విధానంలో మార్పును ఉత్ప్రేరకపరచాలని నేను కోరుకున్నాను. గ్లోబల్ సౌత్, ఆఫ్రికాలో అభివృద్ధి చెందుతున్న దేశాల ఆకాంక్షలను ప్రధాన స్రవంతిలో చేర్చే సందర్భంలో ఇది ప్రత్యేకంగా అవసరం. 125 దేశాలు హాజరైన గ్లోబల్ సౌత్ సమ్మిట్ నుంచి వచ్చిన ప్రతిధ్వనులు మన %+%20 ప్రెసిడెన్సీలో కీలకమైన చొరవ. గ్లోబల్ సౌత్ దేశాలు, వారి భావనలు, వారి ఆలోచనల అభిప్రాయాన్ని పొందడం పరంగా ఇది చాలా ముఖ్యమైన కార్యకలాపం. అలాగే, భారతదేశ అధ్యక్షుడిగా జీ-20లో ఆఫ్రికా దేశాలు ఎన్నడూ లేనంతగా భాగస్వామ్యమయ్యాయని, అంతే కాదు, జీ-20లో ఆఫ్రికన్ యూనియన్ దేశాలను శాశ్వత సభ్యులుగా చేర్చాలనే డిమాండ్ మరింత బలంగా వినిపించింది. మన ఇంటర్‌కనెక్టెడ్ ప్రపంచం అంటే వివిధ రంగాలలో మన సవాళ్లు కూడా ఒకదానితో ఒకటి అనుసంధానించబడి ఉన్నాయి. ఇది 2030 ఎజెండాలో సగం మార్కును చేరుకున్న సంవత్సరం. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల పురోగతి ట్రాక్‌లో లేదని చాలా మంది ఆందోళన చెందుతున్నారు. ఎక్స్‌వైలను సాధించడంలో పురోగతిని వేగవంతం చేయడానికి జీ-20 2023 కార్యాచరణ ప్రణాళిక ముందుకు సాగుతున్న ఎక్స్‌వైల అమలు దిశగా జీ-20 దిశను నిర్దేశిస్తుంది. భారతదేశంలో, ప్రకతితో సామరస్యంగా జీవించడం పురాతన కాలం నుంచి సాధారణ జీవన విధానం, ఆధునిక కాలంలో కూడా వాతావరణ మార్పు చర్యలో మేం మావంతు కషి చేస్తున్నాము. గ్లోబల్ సౌత్‌లోని చాలా దేశాలు ప్రస్తుతం అభివద్ధిలో వివిధ దశలలో ఉన్నాయి. వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి ఏమి చేయకూడదనే పూర్తిగా నిర్బంధ వైఖరికి దూరంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఏమి చేయాలనే దానిపై మరింత నిర్మాణాత్మక వైఖరిని అవలంబించాల్సిన అవసరం ఉందని మేం నమ్ముతున్నాం. చెన్నై హెచ్‌ఎల్‌పీఎస్ సుస్థిరమైన, స్థితిస్థాపకమైన నీలిమందు ఆర్థిక వ్యవస్థ కోసం మన మహాసముద్రాలను ఆరోగ్యంగా ఉంచడంపై దష్టి సారించింది. ఇండోనేషియా ప్రెసిడెన్సీ ద్వారా, గ్రీన్ హైడ్రోజన్ ఇన్నోవేషన్ సెంటర్‌తో సహా స్వచ్ఛమైన గ్రీన్ హైడ్రోజన్ కోసం ప్రపంచ పర్యావరణ వ్యవస్థ ఉద్భవిస్తుంది. 2015 సంవత్సరంలో మేం అంతర్జాతీయ సౌర కూటమిని స్థాపించాం. ఇప్పుడు, గ్లోబల్ బయో ఫ్యూయల్స్ అలయన్స్ ద్వారా, వత్తాకార ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాలకు అనుకూలంగా ఉండే శక్తి పరివర్తనను ప్రారంభించడానికి మేం ప్రపంచానికి సహాయం చేస్తున్నాం. భారతదేశం అత్యంత వేగంగా అభివద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ కావడం యాదచ్ఛికం కాదు. మా సరళమైన, సుదూర, స్థిరమైన పరిష్కారాలు సమాజంలోని బలహీనమైన, అట్టడుగు వర్గాలకు వారి అభివద్ధి కథలను ముందుకు తీసుకెళ్లడానికి శక్తినిచ్చాయి. అంతరిక్షం నుంచి క్రీడలు, ఆర్థిక వ్యవస్థ, వ్యవస్థాపకత వరకు భారతీయ మహిళలు వివిధ రంగాలలో గొప్ప పురోగతిని సాధించారు. మహిళా అభివద్ధి భావనను మహిళా నాయకత్వ అభివద్ధిగా మార్చారు. భారతదేశం జీ20 ప్రెసిడెన్సీలో లింగ-ఆధారిత డిజిటల్ విభజనను మూసివేయడానికి, కార్మిక శక్తి భాగస్వామ్య అంతరాన్ని తగ్గించడానికి, నాయకత్వం, నిర్ణయం తీసుకోవడంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడానికి కషి చేస్తున్నాం. భారతదేశానికి, జీ20 అధ్యక్ష పదవి కేవలం ఉన్నత స్థాయి దౌత్య కార్యక్రమం కాదు. ప్రజాస్వామ్యానికి తల్లిగా, వైవిధ్యానికి నమూనాగా, మేం ప్రపంచానికి కొత్త అనుభూతిని కలిగించేందుకు తలుపులు తెరిచాం. నేడు, పెద్ద ఎత్తున లక్ష్యాలను సాధించడం ఒక ధర్మంగా పరిగణిస్తున్నాం. ఇది భారతదేశానికి చెందినది. జీ20 అధ్యక్ష పదవి కూడా దీనికి మినహాయింపు కాదు. ఇది ప్రజల నాయకత్వ ఉద్యమంగా మారింది. భారతదేశంలోని విస్తారమైన భూభాగంలోని 60 నగరాల్లో 200 కంటే ఎక్కువ సమావేశాలు నిర్వహించబడ్డాయి. ఈ పదవీకాలంలో 125 దేశాల నుంచి దాదాపు 100,000 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

## ధ్వజారోహణంతో ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు





రామచంద్రాపురం, సెప్టెంబర్ 07, మనం న్యూస్: రామచంద్రాపురం మండలం సి. రామాపురం సమీపంలోని గోవర్ధనగిరిపై వెలసి ఉన్న చిన్మయ వేణుగోపాల స్వామి ఆలయంలో గురువారం ధ్వజావరోహణంతో శ్రీకృష్ణాష్టమివేడుకలు మరియు బ్రహ్మోత్తవము లు ముగిశాయని చిన్మయ మిషన్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నారాయణరెడ్డి చెప్పారు.ఉదయం రుక్మిణి సత్యభామ సమేత చిన్మ య వేణుగోపాల స్వామికి స్వపన తిరుమంజనం నిర్వహించారు. సాయంకాలం చక్రస్నానం నిర్వహించారు.అనంతరంఉట్లోత్సవము వేడు కగా జరిగింది. యువకులు పోటీలు పడి ఉట్టిని కొట్టటానికి ప్రయ త్నించారు. పతాకాన్ని అవనతం చేసి ధ్వజావరోహణము చేసారు. దీంతో కృష్ణాష్టమి వేడుకలు ముగిసాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎంకే రాజశేఖర్ రెడ్డి, చిన్మయ మిషన్ సభ్యులు పార్థసారథి, కోదండరామన్, కుమార శేఖర్, జగదీష్, నరసింహా రావు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పూతలపట్టు ఎమ్మెల్యేని కలిసిన ముస్లిం సోదరులు



బంగారుపాళ్యం, సెప్టెంబర్ 07, మనం న్యూస్ : బంగారుపాలెం మండలంలోని మైనారిటీ సోదరులు పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది వారు మాట్లాడుతూ బంగారుపాలెం మండలంలో 5000 మంది ముస్లిం జనాభా ఉందని ఇంతవరకు మండల ప్రభుత్వ ఖాజీ లేదని బంగారు పాల్యం మండల ముస్లింల షాది( కళ్యాణం)చేయుటకు వేరే మండలం వెళ్లాల్సి వస్తుందని కాబట్టి బంగారు పాల్యం మండల పరిధిలో ఉన్న హజరత్ ని ఖాజీల అపాయింట్ చేయాలని కోరడం జరిగింది పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు మాట్లాడుతూ ముస్లింలకి ఎల్లప్పుడూ తోడుంటానని కలెక్టర్‌తో మాట్లాడి బంగారుపాలెం మండల కాజీని అపాయింట్ చేస్తామని మాటిచ్చారు ముస్లిం సోదరులు ఈ మాటకి హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సర్దార్ గారు జిల్లా వక్ఫ్ బోర్డు కార్యదర్శి షేక్ ఫిరోజ్ అహ్మద్(అన్ను), మజీద్ ప్రెసిడెంట్ నూర్ అహ్మద్, సచివా లయ కన్వీనర్ గౌస్, మైనార్టీ నాయకులు చాన్ భాష బలిజిపల్లి బాబు ఎర్రబల్లి బ్రదర్స్ జామియా మజీద్ హజరత్, కుట్టి,అందరూ పాల్గొనడం జరిగింది

## కపిలతీర్థంలోని శ్రీవేణుగోపాలస్వామివారి ఆలయంలో వేడుకగా గోకులాష్టమి



తిరుపతి(టీటీడీ), సెప్టెంబర్ 07, మనం న్యూస్: తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయానికి అనుబంధంగా వున్న శ్రీవేణుగో పాలస్వామివారి ఆలయంలో గురువారం గోకులాష్టమి ఘనంగా జ రిగిం ది. ఇందులో భాగంగా ఉదయం శ్రీ వేణుగోపాలస్వామివారి మూలవర్లకు అభిషేకం నిర్వహించారు. సాయంత్రం వీధి ఉత్సవం చేపట్టారు. ఆ తరువాత స్వామివారికి గోకులాష్టమి ఆస్థానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్ర బాబు, ఏఈవో సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు రవికుమార్,బాలకృష్ణ పాల్గొన్నారు. అదేవిధంగా, కార్వేటి నగరంలోని రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివా రికి, చంద్రగిరి శ్రీ కోదండరామాలయంలోని శ్రీ వేణుగోపాలస్వామి వారికి ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సతీమణి కవితమ్మ

కురబలకోట, సెప్టెంబరు 7, మనం న్యూస్ : తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి సతీమణి పెద్దిరెడ్డి కవితమ్మ గురువారం రాత్రి మదనపల్లె పట్టణం రామారావు కాలనీ శ్రీరస్తు కళ్యాణ మండపంలో జరిగిన గండికోట వారి వివాహ వేడుకలకు హాజరయ్యారు. కోసువారిపల్లె సర్పంచ్ విజయలక్ష్మి రఘుపతి కుమారుడు హరీష్ వివాహ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వధూవరులను మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. పెళ్లిలో ఆమె సందడి చేశారు. నాయకులు, కార్తకర్తలు, బంధుమిత్రులతో పాటు ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించారు.

## శ్రీకష్ణ జన్మాష్టమి వేడుకలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్



నందికొట్కూరు టౌన్, సెప్టెంబర్ 07, (మనం న్యూస్) : నందికొట్కూరు పట్టణంలో శ్రీ కష్ణాష్టమి సందర్భంగా శ్రీ ప్రబోధానంద ఆశ్రమం వారి ఆధ్వర్యంలో గురువారం వాడాల వెంకటేశ్వర్లు నిర్వహించిన శ్రీ కష్ణాష్టమి వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక జీవితాన్ని అలవర్చుకోవాలని. దైవ చింతన కలిగి ఉంటే ప్రతి పనిలో విజయం సాధించవచ్చని భక్తులనుద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా. పట్టణంలో శ్రీ కష్ణ జన్మాష్టమి వేడుకలు ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు.అనంతరం పల్లకి మోసి ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వీరబొమ్మ రూపాదేవి, వైసిపి నాయకులు వి.ఆర్ శ్రీను, రజిని కుమార్ రెడ్డి, నిర్వాహకులు వాడాల వెంకటేశ్వర్లు, ప్రబోధానంద సేవా సంస్థ వారు మరియు భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అలజడులు సృష్టించడమే టీడీపీ పని

- భీమవరం ఘటన పై ఎమ్మెల్యే మీడియా సమావేశం



మంత్రాలయం ,సెప్టెంబర్ 7 మనం న్యూస్ : రాష్ట్రంలో టిడిపి పార్టీ అలజడులు సష్టించడమే పనిగా పెట్టుకుందని మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగరెడ్డి ధ్వజమెత్తారు. గురువారం హైదరాబాదు నుంచి మీడియా తో మాట్లాడుతూ లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర యమ గళం పాదయాత్ర గా మారిందని అన్నారు. భీమవరం లో లోకేష్ ప్రోద్బలంతోనే అల్లరి మూకలను రెచ్చగొట్టే దాడులను ప్రోత్సాహించడమే కాకుండా లాండ్ ఆర్డర్ ను సవ్యంగా నిర్వహిస్తున్న పోలీసులపై దాడి చేసి వారి రక్తం కళ్ల జూశారని మండిపడ్డారు. శవాలతో శవ రాజకీయాలు చేయాలని బాబు, లోకేష్ తాపత్రయమన్నారు. రాష్ట్రంలో టీడీపీ ఎన్ని కుట్రలు చేసినా ఎన్ని రకాల అల్లజడులు సష్టించిన వారి కళ నేరవేరదన్నారు. హింసను ప్రేరేపిస్తే జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదన్నారు. చంద్రబాబు పాలనంతా అభివద్ధి పేరుతో అవినీతి కి పాల్పడటం జరిగిందన్నారు. ఐటీ శాఖ ఇచ్చిన నోటీసు ప్రకారం 118 కోట్ల 98 లక్షల 13వేల 207 అవినీతి సోమ్ము బాబు చేరినట్లు నోటిసులో వివరించారు. దీనిపై బాబు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. 2024 లో కూడా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## మూడవ దశ రీసర్వే ప్రక్రియపై పకడ్బందీ ప్రణాళిక రూపొందించండి

- జిల్లా కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి




నంద్యాల, సెప్టెంబర్ 7 మనం న్యూస్ : జిల్లాలో చేపట్టిన మూడవ రీ-సర్వే కార్యక్రమాని పకడ్బందీగా, వేగవంతంగా పూర్తి చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలన్ని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి సర్వేయర్లను ఆదేశించారు. శుక్రవారం రాత్రి కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ మూడవ విడత రీ సర్వే ప్రక్రియపై మండల, సచివాలయ సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రా హుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 150 గ్రామాలలో చేపట్టే మూడో విడత రీసర్వే కార్యక్రమంలో భాగంగా తొలుత 56 గ్రామాల ను ఎంపిక చేసుకొని పూర్తి చేసేందుకు పకడ్బందీ ప్రణాళిక రూపొం దించుకోవాలని మండల, సచివాలయ సర్వేయర్లను ఆదేశించారు. రా ష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే కార్యక్రమంలో ఆల స్యం చేయకుండా నిర్దేశిత గడువులోగా త్వరితగతినగతిన పూర్తి చే సేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ లో ఉన్న భూ హక్కు పత్రాల పంపిణీకి సంబంధించి ప్రత్యేక దష్టి సారించి ఈ నెల 30వ తేదీలోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సర్వే పూర్తయిన గ్రామాలలో పెండింగ్ ఉన్న స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ నిర్దేశించి న గడువు లోపు పూర్తి చేయాలన్నారు. డిపిఆర్ఓ, నంద్యాల వారి ద్వారా జారీ

## హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న యువకుడికి రూ.10,000 ఆర్థిక సాయం

- శివారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ అధినేత నకేశ్ రెడ్డి దాతృత్వం

కౌతాళం, సెప్టెంబర్ 07, (మనం న్యూస్) : కౌతాళం మండల పరిధిలోనే బదినేహాల్ గ్రామానికి చెందిన యువకుడుకి కర్నూల్ గాయత్రి హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మెడకు ఆపరేషన్ కోసం శివారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ అధినేత నకేష్ రెడ్డి 10000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఏ సమస్య ఉన్న నేనున్నానంటూ అందరూ బాగోగులు చూసుకునే నకేష్ రెడ్డికి, తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# భారత్ జూడో యాత్ర.. దేశ చరిత్రలో చారిత్రాత్మకం

నంద్యాల,సెప్టెంబర్ 07, (మనం న్యూస్): ప్రపంచంలో కెల్లా దేశం మొత్తం పాదయాత్ర చేసిన ఏకైక నాయకుడు రాహుల్ గాంధీకి మాత్రమే దక్కుతుందని నంద్యాల పార్లమెంటు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఏఐసీసీ మెంబర్ జే లక్ష్మీ నరసింహ యాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి గాంధీ చౌక్ వరకు భారత జోడో సమ్మేళన పాదయాత్ర జరిగింది. అనంతరం లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రను ఒకసారి గుర్తు చేసుకుంటే .. మన దేశ ప్రజలను కులాల పేరిట మతాల పేరిట ప్రాంతాల పేరిట విభజించి పాలించే బ్రిటిష్ వారిని ఆనాడు తరిమికొట్టటానికి అన్ని వర్గాల ప్రజలను సంఘటితం చేసింది నాటి జాతీయ కాంగ్రెస్ అన్నారు. ఇటీవల కాలంలో భారతీయ జనతా పార్టీ కేంద్రంలో పలు రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చాక ప్రజలను మతాల పేరుతో కులాల పేరుతో ప్రాంతాల పేరుతో విద్వేషాలు రగిలిస్తూ విభజిస్తుందన్నారు. బిజెపి విద్వేష పూరిత విభజన రాజకీయాలను నిలవరించడానికి కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలను సంఘటన చేయడానికి భారత్ యాత్ర చేపట్టిందన్నారు. దేశ చరిత్రలో కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు 4081 కిలోమీటర్ల పాదయాత్ర చేసిన చరిత్ర ఒక్క రాహుల్ గాంధీకే దక్కుతుందన్నారు. 12 రాష్ట్రాల్లో రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు 75 జిల్లాల, 76 పార్లమెంట్ నియోజకవర్గలు, 100 కార్నర్ సమావేశాలు, 13 బారి బహిరంగ స భలు నడిచి కోట్ల మంది ప్రజలకు రాహుల్ గాంధీ ఇచ్చిన సందేశం దేశ ప్రజల ప్రేమతో ఐక్యంగా ఉండాలని.. విద్వేషాలను విడనాడాలని. తద్వారాన్ని దేశ గౌరవం ప్రపంచ దేశాల ముందు పెరుగుతుందని దేశ అభివద్ధి సాధ్యమవుతుందని రాహుల్ గాంధీ సందేశమిచ్చారన్నారు. దేశంలో పెరుగుతున్న అధిక ధరలు ,పెట్రోలు, డీజిల్ ,గ్యాస్, నిత్య అవసర సరుకుల ధరలు తగ్గించాలని,గతంలో ఎన్నడూ లేని విధంగా నిరుద్యోగం పెరిగిందని, విద్యావంతులకు ఉద్యోగాలకు ఇవ్వాలని. రైతులకు గిట్టుబాటు ధరలు ఇచ్చి రైతును కాపాడాలని..రాష్ట్రాల హక్కులను కాపాడాలని ప్రజల భిన్న సంస్కతులను పరిరక్షించుకోవాలని భారత్ జూడో పాదయాత్ర జరిగిందన్నారు. ఇది మరో స్వాతంత్ర సంగ్రామ స్ఫూర్తి అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. .బిజెపి పాలనలో స్వాతంత్ర సమరయోధులకు అవమానం జరుగుతోందన్నారు. బిజెపి మహాత్మా గాంధీని. జవహర్లాల్ నెహ్రూ ని ,అబుల్ కలాం ఆజాద్, ఇందిరా గాంధీని అవమానిస్తున్నాదన్నారు. దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన చరిత్ర గాంధీ నెహ్రూ కుటుంబానిదని, సోనియా గాంధీని రాహుల్ గాంధీని కూడా వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. భారత్ జూడో యాత్ర... తర్వాత కాంగ్రెస్ హిమాచల్ ప్రదేశ్ కర్ణాటకలో ఘన విజయం సాధించిందన్నారు. దేశంలో.. బీజేపీ ఓడించే సత్తా కాంగ్రెస్కు ఉందని ఈ విజయాలు నిరూపించాయన్నారు. కాంగ్రెస్ దాని మిత్రపక్షాలతో ఇండియా కూటమి ఏర్పడిందని, ఈ కూటమి రానున్న ఎన్నికల్లో బిజెపిని ఓడించి తీరుతుందన్నారు. దేశాన్ని అనైక్యతగా చేసే బిజెపి విద్వేష రాజకీయాలను ఓడించడమే దేశ ప్రజల ముందున్న ప్రధమ కర్తవ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. మ్యానిఫెస్టోలో భాగంగా. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే :








1) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా అమలు,
2) రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 అమలు,
3) ఉద్యోగులకు పాత పెన్షన్ స్కీములు,
4) మూడు లక్షల రూపాయల వరకు రైతులకు రుణమాఫీ,
5) కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మొదటి వంద రోజుల్లోనే యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు,
6) ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు సంక్షేమ పథకాలు సామాజిక న్యాయం అమలు,
7) రాయలసీమకు ఉత్తరాంధ్రకు బుందేలండ్ తరహా ప్యాకేజీ,
8) న్యాయ పథకం కింద పేదలకు సంవత్సరానికి 72 వేల రూపాయలు నేరుగా వారి ఖాతాలో జమ చేస్తాం,
9) వంట గ్యాస్ సిలిండర్ను 500 రూపాయలకే ఇస్తాం,
10) రైతులకు ఉచిత విద్యుత్ కొనసాగిస్తాం,
11) నంద్యాల పార్లమెంటులో ఉన్న సిద్దేశ్వరం అలుగు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం,
12) నంద్యాల పార్లమెంట్ ప్రతి నియోజకవర్గంలో రైతు బజార్లను ఏర్పాటు తదితర హామీలను అమలు చేస్తామన్నారు. ఈ కర్తవ్య నిర్వహణలో నంద్యాల పార్లమెంటు జిల్లా ప్రజలు కాంగ్రెస్ పార్టీ పోరాటానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ పీసీసీ కార్యదర్శి చింతల మోహన్ రావు, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి డా''గార్లపాటి మద్దిలేటి స్వామి,జిల్లా కార్యదర్శి ఉన్నిగౌర్ల జనార్దన్ నంద్యాల పట్టణ అధ్యక్షులు చింతలయ్య, మానపాటి శ్రీనివాస్ గౌడ్, సుప్రవీణా, నంద్యాలకో ఆర్డినేషన్ సభ్యులు ఫరూఖ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లయ్య, రాష్ట్ర సోసియల్ మిడియా కో ఆర్డినేటర్ లక్ష్మన్న,శ్రీశైలం ఇంచార్జి ఇస్మాయిల్, డోన్ నియోజకవర్గం యూత్ అధ్యక్షులు శేఖర్ యాదవ్, బేతంచెర్ల మండల అధ్యక్షుడు రామాంజనేయులు యాదవ్, డోన్ మండల ఎస్సి సెల్ రామ మద్దయ్య నంద్యాల జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు నాగలింగం బాలకష్ణ ఆళ్లగడ్డ సోసియల్ మీడియా అధ్యక్షులు సంజయ్ కుమార్, మధు నియోజకవర్గం కోఆర్డినేషన్ సభ్యులు సాంబశివుడు, సంశేలు, జలదుర్గం అధ్యక్షులు నాగరాజు,లోకెనాథ్, మహేంద్ర, ప్యాపిలి మండల ఎస్సి సెల్ మల్లికార్జున,చిన్నహుస్సేన్ భాష,సేవాదళ్ జయలక్ష్మి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ

- ఏఐసీసీ సెక్రెటరీ సిడి మయ్యప్పన్



కర్నూలు, సెప్టెంబర్ 07,మనం న్యూస్ : దేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ గారని భారత్ జూడో యాత్ర చారిత్రాత్మక మైనదని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సెక్రెటరీ సిడి మయ్యప్పన్ గారు అభివర్ణించారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సూచన మేరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు గారి ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం సాయంకాలం జరిగిన భారత్ జోడో సమ్మేళన్ యాత్రలో భాగంగా. మయ్యప్పన్ గారు మాట్లాడుతూ భారత్ జోడో యాత్ర ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ గారు 7 సెప్టెంబర్ 2022 ప్రారంభించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఈ రోజు ఆ స్ఫూర్తితో ఈ కార్యక్రమము దేశవ్యాప్తంగా ఈరోజు జరిగిందని భా రత్ జోడోయాత్ర చారిత్రకమైన యాత్ర అని ఇది తమిళనాడు రాష్ట్రంలోని కన్యాకుమారి నుండి రాహుల్ గాంధీ గారు యాత్ర ప్రారంభించి 4800 కిలోమీటర్లు నడిచారని కాశ్మీర్ వరకు సాగిన యాత్ర 75 జిల్లాలు 75 పార్లమెంటు నియోజక వర్గాలు 12 రాష్ట్రాలు 2 కేంద్రపాలిత ప్రాంతాల గుండా భారత్ జోడో యాత్ర విజయవంతంగా సాగినదని ఈ యాత్రలో దేశ ప్రజలు లక్షలాదిగా రాహుల్ గాంధీ గారికి బ్రహ్మరథం పట్టారని ఈ భారత్ జోడో యాత్ర దేశ సమగ్రత సమైక్యతకు నిదర్శనమని వచ్చే ఎన్నికల్లో దేశ ప్రజలు రాహుల్ గాంధీ గారు దేశ ప్రధాని కావాలని కోరుతున్నారని మాయప్పన్ గారు తెలియజేశారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు గారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ గారు పాదయాత్ర మొదలుపెట్టిన తర్వాత మోడీ గారి గుండెల్లో రైళ్ళు పరిగెత్తుతున్నాయని మోడీ రకరకాల విన్యాసాలు చేసి రాహుల్ గాంధీ గారి పార్లమెంటు సభ్యత్వం రద్దు చేయించారని రాహుల్ గాంధీ ప్రజల గుండెల్లో నిలిచిపోయాడని మోడీ మత కల్లోలాలు సష్టిస్తున్నాడని మోడీని వ్యతిరేకించే వారందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరుచున్నానని మోడీ ప్రధాని అయ్యాక దేశంలో ఒక చిన్న ప్రాజెక్టు కూడా నిర్మించ లేదని ఏ ఒక్క అభివద్ధి పని కూడా జరగలేదని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో గ్యాస్ 500కే ఇస్తుంటే మోడీ గారు 1200 ఇస్తూ ఎన్నికల స్టంట్ గా 200 తగ్గించారని మోసపూరిత మోడీ గారిని నమ్మకుండా కాంగ్రెస్ పార్టీకి మద్దతిస్తే రాష్ట్రానికి ప్రత్యేక హో విభజన చట్టంలోని అన్ని అంశాలను పరిష్కరిస్తారని దేశ ప్రజలు రాహుల్ గాంధీ గారికి మద్దతు ఇవ్వవలసిందిగా మిమ్మల్ని అందరిని కోరుచున్నానని సుధాకర్ బాబు గారు తెలియజేశారు. ముందుగా మయప్పన్ గారు డిసిసి అధ్యక్షులు సుధాకర్ బాబు గారి నాయకత్వంలో పార్టీ కార్యాలయం నుండి భారత్ జోడో సమ్మేళన్ యాత్ర బయలుదేరి స్థానిక నెహ్రూ రోడ్డు చౌకు బజార్ గడియారం హాస్పిటల్ పెద్ద మార్కెట్ మీదుగా పాత బస్టాండు అంబేద్కర్ సర్కిల్ వరకు పాదయాత్ర సాగినది. అనంతరం మయ్యప్పన్ గారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు జాన్ విల్సన్ ఎన్ ఏస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు నాగమధు యాదవ్ డిసిసి ప్రధాన కార్యదర్శి కె సత్యనారాయణ గుప్త ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్ సి హెచ్ బజారన్న ఆదోని ఇంచార్జ్ దేవిశెట్టి ప్రకాష్ ఎమ్మిగనూరు ఇంచార్జ్ కె లక్ష్మీనారాయణ రెడ్డి కోడుమూరు ఇంచార్జ్ దామోదరం రాధాకష్ణ మంత్రాలయం ఇంచార్జ్ కె బాబురావు ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఖాసీం వలి సీనియర్ నాయకులు నీలకంఠప్ప మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు నూరు అహ్మద్ కిసాన్ సెల్ అధ్యక్షులు పోతుల శేఖర్ పిసిసి కార్యదర్శి చిప్పగిరి లక్ష్మీనారాయణ మహిళా కాంగ్రెస్ సిటీ అధ్యక్షురాలు ఎస్ ప్రమీల ఎస్సీ సెల్ సిటీ అధ్యక్షులు డబ్ల్యూ సత్య రాజు డిసిసి ఉపాధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ డిసిసి కార్యదర్శి లాజరస్ ఏజాస్ రియాజ్ కాంగ్రెస్ నాయకులు బి సుబ్రహ్మణ్యం డేవిడ్ పాల్ జోసఫ్ నోయల్ విక్టర్ వశీభాష ధూద్ ఫిరా నాగ శేషు ఐఎన్టీయూసీ నాయకులు బీటి స్వామి ఆనందం మహిళా కాంగ్రెస్ నాయకులు మద్దమ్మ సాయి భార్గవి కరుణమ్మ అబిదా ఎల్లమ్మ సారమ్మ మొదలగు వందల మంది మహిళలు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై విస్తృత అవగాహన కల్పించండి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కారదర్శి డా.కె.ఎస్.జవహర్ రెడ్డి



నంద్యాల, సెప్టెంబర్ 07,మనం న్యూస్ : ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రవేశపెడుతున్న ''జగనన్న ఆరోగ్య సురక్ష'' కార్యక్రమంపై ప్రజల్లో విస్తత అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కారదర్శి డా.కె.ఎస్.జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను సూచించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి సంబంధిత కార్యదర్శులతో కలిసి ఏపీ సెక్రటేరియట్ నుండి వర్చువల్ విధానంలో సుస్థిర అభివద్ధి లక్ష్యాలు, జగనన్న ఆరోగ్య సురక్ష, గ్రామవార్డు సచివాలయాల సేవలు, ఐసిడిఎస్ పథకాలు, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డా. కే ఏస్ జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.కలెక్టర్ ఛాంబర్ నుంచి జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లాధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కారదర్శి డా.కె.ఎస్. జవహర్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే నెల 15 నుండి ప్రభుత్వం నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష'' కార్యక్రమంపై ప్రజల్లో విస్తత అవగాహన కల్పించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను సూచించారు. సుస్థిర అభివద్ధి లక్ష్యాల ప్రగతిలో వందశాతం ఫలితాలను సాధించాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని లైన్ డిపార్టుమెంట్ల అధికారులు అందరూ సమన్వయంతో వ్యవహరిస్తూ ప్రజల్లో విస్తత అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెల 15 నుండి వాలంటీర్ల ద్వారా ఇంటింటి ప్రచారం నిర్వహించాలన్నారు. జిల్లాలో 11 గ్రామాల్లో నీరు కలుషితమవుతున్నట్లు సర్వేలో వెల్లడైందని జిల్లా పంచాయతీ అధికారి, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, వైద్యాధికారులు సమన్వయం చేసుకొని అతిసారా, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. డిపిఆర్ఓ, నంద్యాల వారి ద్వారా జారీ.

## పత్తిలో పచ్చ దోమ నివారణకు చర్యలు

ఓర్వకల్లు, సెప్టెంబర్ 07, (మనం న్యూస్) : పత్తి పంటను ఆశించే పచ్చ దోమ నివారణకు వ్యవసాయ అధికారుల సలహాలు పాటించాలని మండల వ్యవసాయాధికారి సుధాకర్ రైతులకు సూచించారు. గురువారం మండల పరిధిలోని పాలకొలను, హుసేనాపురం, గుట్టపాడు తదితర గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న పత్తి పంటలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పత్తి పంటలో పచ్చ దోమను గమనించి వాటి నివారణకు రైతులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంఏఓ సుధాకర్ మాట్లాడుతూ. పచ్చ దోమ నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.4 ఎంఎల్, లేదా థియోమిథాక్సామ్ 0.2 గ్రాములు, లేదా ఎసిఫేట్ 1.5 గ్రాములను ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో యూరియా, డిఏపి, కాంప్లెక్స్ ఎరువులను అందుబాటులో ఉంచామని, కావాల్సిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆయా గ్రామాల పరిధిలోని రైతు భరోసా కేంద్రాలలో తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఇఓ భాస్కర్, రైతులు పాల్గొన్నారు.


## గడపగడపకు మన ప్రభుత్వం



బేతంచర్ల, సెప్టెంబర్ 7, మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మండల పరిధిలో ఏం బాయ్ గ్రామంలో ఈ కార్యక్రమం ని ర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి ఎంబాయి గ్రామ సర్పంచ్ యుగంధర్ ఆధ్వర్యంలో గడపగడపకు వెళ్లి వైసిపి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను లబ్ధి పొందిన పథకాలు తెలుపుతూ గ్రామంలో ప్రజలు ఇబ్బంది లేకుండా గ్రామాలలో సచివాలయం ఏర్పాటు చేసిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమేనని ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వమే ఎంపీపీ బుగ్గల నాగభూషణ్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు బాబుల్ రెడ్డి ఉర్దూ మైనార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మూర్తుజావలి గూని నాగరాజు దస్తగిరి తిరుమలేష్ రెడ్డి కోడె వెంకటేశ్వర్లు మురళి కష్ణ, కష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## తిరుపతి పాలక మండల సభ్యులకు సన్మానం

- వై.సీతారామరెడ్డికీ, వై.ప్రదీప్ రెడ్డీకి సన్మానం చేసిన బాపురం గుర్నాథ్ రెడ్డి



కౌతాళం సెప్టెంబర్ 07, (మనం న్యూస్): ఎక్కడ ప్రజలకు సమస్య వచ్చిన మేమున్నామంటూ ముందుకు నడిపిస్తున్న మంత్రాల యం ఎమ్మెల్యేవై బాలనాగరెడ్డి వారి కుటుంబానికి జిల్లాలోనే ప్రత్యే కత. తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రమైన దేవాలయంలో పాలక మండల సభ్యులుగా ఎంపికైన ''వై సీతారామరెడ్డికి ఇవే మా హదయపూ ర్వక శుభాకాంక్షలు అని ఇంక ముందు ముందు మంచి పదవులు పొందాలని కౌతాళం మండలం బాపురం యువ నాయకుడు గుర్నాథ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో బాపురం గుర్నాథ్ రెడ్డి, దివాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



ఆదోని సెప్టెంబర్ 7, మనం న్యూస్ : పట్టణంలోని అమ రావతి ఇంటర్నే షనల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శ్రీకష్ణ అష్టమి పురస్కరించుకొని విద్యార్థులు వేషధారణలు ధరించి అబ్బురపరిచారు. పాఠశాల కరస్పాండెంట్ రామకష్ణ ఆధ్వ ర్యంలో విద్యార్థుల తో పాటలు నత్యాలు ప్రసంగాలు వివిధ సాంస్కతి కార్యక్రమాలు నిర్వహి స్తూ గోపిక, శ్రీకష్ణ వేషధారణలు ధరించడంతో ఆకట్టుకున్నాయి. కరెస్పాండెంట్ రామకష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కతిక కార్యక్రమాలు పాటల పోటీలు అవసరం అన్నారు. చదువును ఒత్తిడితో కాకుం డా ఇష్టంతో చదివి ఉన్న స్థాయిని పదవులను అధిరోహించే విధంగా తాపత్రయ పడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజేశ్వరి సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో వినాయక చవితి పండుగ జరుపుకోవాలి

- ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

ఆదోని సెప్టెంబర్ 07, మనం న్యూస్ : డివిజన్‌లో శాంతియుత వాతావరణంలో వినాయక చవితి పండుగ జరుపుకోవాలని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అన్నారు. గురువారం మధ్యాహ్నం మునిసిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో గణేష్ చతుర్థి పండుగ ముందస్తు ఏర్పాట్లపై అధికారులు, గణేష్ కమిటీ, మరియు విశ్వహిందూ పరిషత్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వినాయక మండపాలు ఏర్పాటు చేసే భక్తులు భక్తిశ్రద్ధలతో పండుగలు జరుపుకోవాలని సూచించారు.గణేష్ శోభాయాత్ర నిర్వహించే మార్గాల్లో రహదారులు మరమ్మత్తులు చేపట్టాలని, విద్యుత్తు అంతరయం కలగకుండా చూడాలని, వేలాడే విద్యుత్ తీగలను సరిచేయాలని అన్నారు. ప్రధాన కూడలి ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, బందోబస్తు ఏర్పాటు చేయాలని చెప్పారు. అన్ని శాఖల సమన్వయంతో పండుగను విజయవంతం చేయాలని సూచించారు. మద్యం దుకాణాలు ఒక రోజు పాటు మూసి ఉంచాలని ఆదేశించారు.శాంతియుత వాతావరణంలో భక్తి





శ్రద్ధలతో వినాయక చవితి ని జరుపుకోవాలని అన్నారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు.గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కమిటీల సభ్యులు అందరూ మట్టి గణపతి విగ్రహాలను ప్రోత్సహించాలని అన్నారు. గణేష్ మండపాలలో ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గణేష్ మండపానికి ఒకరు లేదా ఇద్దరు ఇన్చార్జిని నియమించాలని సూచించారు. ఇతర ప్రాంతాల నుండి వినాయకుని నిమజ్జనానికి వచ్చే భక్తులకు అసౌకర్యం లేకుండా చూడాలన్నారు. నిమజ్జన స్థలాలలో లైటింగ్, బ్యారికేడ్ లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నిమజ్జన పాయింట్‌లో గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని మత్స్య శాఖ అధికారులను సబ్ కలెక్టర్ ఆదేశించారు. అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని అగ్నిమాపక అధికారిని ఆదేశించారు. వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముందస్తుగా అందరూ గణేష్ మండలి నిర్వాహకుల పూర్తి వివరాలు అందించాలని కోరారు. ప్రతి మండపం యొక్క సమాచారం తప్పనిసరి అందించాలని, ఇది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. వర్షాలు కురుస్తుండడంతో మండపాల వద్ద చిన్న పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. సరిపోను క్రేన్లలను ఉంచాలని అన్నారు, నిమజ్జనం రోజున మద్యం దుకాణాలు మూసీ వేయాలని అయన ఆదేశించారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని గణేష్ మండలి వద్ద పోలీసు పెట్రోలింగ్ పకడ్బందీగా అమలు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. లి వినాయకుల నిమజ్జనానికి సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు అధికారులు ప్రణాళికాబద్ధంగా చేయాలని తెలిపారు. వినాయక నిమజ్జనానికి నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని, వినాయక ఉత్సవాలు, నిమజ్జనం ప్రాంతం వద్ద బ్యారికలను ఏర్పాటు చేయాలన్నారు. బసాపురం పరిధిలో నిమజ్జనం ఏర్పాట్లు గత సంవత్సరం కంటే ఈ యొక్క సంవత్సరం ఎక్కువ ఏర్పాట్లు క్రేన్స్, బరికెడ్స్, లైటింగ్, గజ ఈతగాళ్ళు, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో డి.ఎస్.పి లు శివ నారాయణ స్వామి, డిఎస్పి సీతారామయ్య, డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి ఆదోని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, తాసిల్దారులు వెంకటలక్ష్మి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పంట నమోదును పరిశీలించిన తహసీల్దార్



వెల్దుర్తి: సెప్టెంబర్ 07, (మనం న్యూస్) : వెల్దుర్తిమండలపరిధిలోనిచెరుకులపాడు, కొసనపల్లి, గ్రామాల్లో పంట నమోదు ప్రక్రియను తాసిల్దారు శివ రాముడు, వ్యవసాయ అధికారి అక్బర్ బాషా గురువారంపరిశీలించారు. అనంతరం పంట నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేయాలని రైతు భరోసా సిబ్బందిని ఆదేశించారు.మండలంలో పంట సాగు చేసిన ఏ ఒక్క రైతుని వదలకుండా పంట నమోదు చేయాలని తెలిపారు. రైతు భరోసా సిబ్బంది, గ్రామ విఆర్ఓ,సర్వేయరు కలిసి సమన్వయముతో పంట నమోదు చేయాలని తెలిపారు. మండలములోని అన్నీ గ్రామాలలోని రైతులు మీ గ్రామ ములోని రైతు భరోసా కేంద్రమును సంప్రదించి పంట నమో దు చేసుకోవాలని తెలిపారు.ఈనాము భూములు, దేవదాయ భూములు, వక్ఫ్ భూములు, డి పట్టా, రిజిస్టర్ పేపర్ల ద్వారా భూములు సాగు చేస్తున్న రైతులకు కూడా పంట నమోదు చేసుకోవొచ్చు అని అన్నారు.కౌలు పై సాగు చేస్తున్న కౌలు రైతుల యొక్క పంట పొలాలను కూడా పంట నమోదు తప్పనిసరిగా చేయాలని ఆదేశించారు.పంట నమోదు చేసుకొన్న రైతులకు వ్యవసాయ రాయితీ పథకాలు, ఉచిత పంటల భీమా, సున్నా వడ్డీ పంట రుణాలు, కనీస మద్దతు ధరపై పంట దిగుబడుల అమ్మకాలు, వైఎస్ఆర్ రైతు భరోసా పంట నష్ట పరిహారము వంటి పథకాలు అందుతాయని తెలియజేసారుఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో వీఆర్ఏ,రైతు భరోసా సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపు తప్పి యువకుడు మృతి



ఆదోని, సెప్టెంబర్ 07, మనం న్యూస్ : ఆదోని మండలం పాండవగల్ గ్రామ సమీపంలో బోయ వీరేష్ (26)అను యువకుడు రోడ్డు ప్రమాదానికి గురై మతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది.పెద్ద తుంబలం ఎస్సై పీరయ్య తెలిపిన వివరాలు ఇలా ఉండగా కోసిగి మండలం కొలమాన్ పేట గ్రామానికి చెందిన బోయ వీరేష్ తన ద్విచక్ర వాహనంపై ఉదయం తల్లికి చికిత్స నిమిత్తం ఆదోనిలో ఒ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువచ్చి,చికిత్స అనంతరం తల్లిని ఆటోలో ఎక్కించి కోసిగికి పంపగా బోయ వీరేష్ తన ద్విచక్ర వాహనంపై కోసిగికి ప్రయాణం కొనసాగిస్తున్న పాండవగల్ గ్రామ సమీపాన ప్ర. దాన రహదారిపై ప్రమాదం చోటుచేసుకుంది.మతుడికి ముగ్గరు కొడుకులు,ఒక కుమార్తె,భార్య ఉన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుతకలు

వెల్దుర్తి: సెప్టెంబర్ 07, (మనంన్యూస్) : వెల్దుర్తిపట్టణంలొని శ్రీ సత్య సాయి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు''శ్రీ కష్ణ జన్మాష్టమి వేడకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సత్య సాయి స్కూల్ కరెస్పాండెన్స్ జీ.వి. రమణ గఆధ్వర్యంలో శ్రీ కష్ణుని పూజ కార్యక్రమము కేశవ స్వామిమంత్రోచ్ఛారణచేశారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు తల్లిదండ్రులకు ప్రసాదము అల్పాహారంగాఅందించారు. శ్రీ కష్ణుని జన్మవత్తాంతం గురించివివరించారు.విద్యార్థిని విద్యార్థులు శ్రీ కష్ణని పాటలకు నత్యాలతో ప్రేక్షకులను రంజింపజేశారు. ఉట్టి కొట్టే కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థులలో ఆనందాలను నింపారు. ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు ఆటపాటలతో శ్రీ కష్ణ జన్మాష్టమి వేడకలను ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమములో కరెస్పాండెట్ జీ.వి.రమణ, హెచ్ఎం గఫూర్, ఏవో.ప్రసాద్. బి. తిప్పారెడ్డి, దిలీప్, ప్రభాకర్, అల్లబకష్,రఘు, త్రినేత్ర, పరశురామ్, మేడం నాఫీజ, రేవతి, రాజ్యలక్ష్మి,సుజాత, జయశ్రే, షాహిన్,ఫరా, సుజాత, ఫాతిమా, తది తరులు పాల్గొన్నారు.

# జూనియర్ డాక్టర్.. నిర్వాకం..!!

- మెడికల్ షాప్‌లో.. చికిత్స
- వికటించిన.. వైద్యం
- చేతులెత్తేసిన... జూనియర్ డాక్టర్
- కర్నూలుకు బాధితుడి.. తరలింపు
- బాలుడి మృతి
- కేసులు లేకుండా.. బాలుడి ప్రాణానికి వెల కట్టిన.. పెద్దమనుషులు, నిందితులు



ఎమ్మిగనూరు క్రైం, సెప్టెంబర్ 07, మనం న్యూస్ : కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరులో దారుణం జరిగింది. ఓ ప్రైవెట్ వైద్యుడి నిర్వాకంతో ఓ బాలుడు మతి చెందారు. కర్నూలు జిల్లా పెద్దకడబురు మండలం కంపాడుకు చెందిన బాలుడికి బొడ్డు కింద భాగంలో చీము వస్తుండటంతో బాలుడి తల్లిదండ్రులు తమ పిల్లాడిని తీసుకొని గత మూడు రోజుల కిందటె ఎమ్మిగనూరులో ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేసి పదవి విరమణ పొందిన వైద్యుడు ఏర్పాటు చేసిన వైద్యాశాలకు వెళ్లారు. అక్కడ పదవీ విరమణ పొందిన వైద్యుడు ఉన్నాడో, లేదో కాని, ఆయన దగ్గర పని చేసే జూనియర్ వైద్యుడు ఇదేంత పని నేను చేయగలనని చెప్పాడు. ఓ మెడికల్ షాప్‌లోకి తీసుకువెళ్లి బాలుడికి చీము కారుతున్న ప్రదేశంలో కోత పెట్టడంతో బాలుడి పేగులు బయట పడ్డాయి. అను కున్నది ఒక్కటి జరిగింది మరోకటి కా వడంతో సదరు జూనియర్ డాక్టర్ గుట్టు చప్పుడు కాకుండా పేగులు బయట పడ కుండా ప్లాస్టర్ వేసి, బాబుకు సీరియస్ గా ఉంది, మెరుగైన వైద్యం కోసం క ర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి వె ళ్లాలని సూచించాడు. ఎలాగై నా తమ బిడ్డను బ్రతికించుకోవాలని జూనియర్ వైద్యుడి సూచనతో తల్లిదండ్రులు హుటాహుటిన బాలుడిని కర్నూలుకు తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు బాలుడు మృతి చెందినట్లు చెప్పారు. దీంతో బాలుడి తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగి పోయారు. శవాన్ని ప్రభుత్వ వైద్యాశాల నుండి ఏం.ఎల్.సి చేసి, విషయాన్ని ఎమ్మిగనూరు పోలీసులకు తెలిపినట్లు సమాచారం. ఈ సంఘటన పై పోలీసులు బాధితులను, బాలుడి మతికి కారణమైన వైద్యులను, మెడికల్ షాప్ నిర్వహకుడిని స్టేషన్‌కు పిలిపించి విచారించినట్లు తెలిసింది. పెద్దమనుషుల పంచాయితీతో బాధితులు, నిందితులు రాజీ పడి బాలుడి మతికి వెల కట్టినట్లు విశ్వసనీయ సమాచారం. ఎమ్మిగనూరు పట్టణంలో సంవత్సర కాలంలో వైద్యం వికటించి పదుల సంఖ్యలో మతి చెందారు..ఈ ఘటనలపై ఉన్నత వైద్యాధికారులకు, పోలీసు అధికారులకు సమాచారం ఉన్నప్పటికీ ఏమి చేయలేక పోతుండడం శోచనీయం. ఎందుకంటే బాధితులు వైద్యులతో రాజీ పడిపోతున్నారు. దింతో అధికారులు ఏమి చేయలేక మిన్నకుం డిపోతున్నారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగా జరుగుతున్న మరణాలను ఆపాలంటే, సుమోటో కింద కేసులు స్వీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# స్త్రీనిధి రుణ వాయిదాలు పేటీయం ద్వారా స్త్రీనిధికి చెల్లింపు

- ఏపీఎం శ్రీనివాసులు
- స్త్రీనిధి మహిళా బ్యాంక్ నూతన బ్యాంకు విధానం

నందికొట్కూరు. సెప్టెంబర్ 07, (మనం న్యూస్) : శ్రీనిధి-మహిళా బ్యాంక్ నూతనంగా ప్రవేశపెట్టిన పేటియం మిషన్ పద్ధతి ద్వారా ఋణ వాయిదాలు చెల్లించే విధానం ప్రయోగాత్మకంగా గౌరవ ప్రాజెక్టు డైరెక్టర్ నంద్యాల జిల్లాలోని జూపాడు బంగ్లా మండలంలో జరిగిన సమావేశంలో మూడు పేటియం మెషిన్‌లను పగిడ్యాల,వెలుగోడు మరియు నంద్యాల మండలంలను ఎంచుకొని ప్రారంబించడం జరిగినది ఈ సందర్భంగా పగిడ్యాల మండల ఏపీఎం శ్రీనివాసులు ఈ కార్యక్రమంలో తెలియజేయడం జరిగింది, స్త్రీనిధి ఎజియం జిపిఎస్ నాగప్రసాద్, నందికొట్కూరు ఏసి డేగలయ్య, ఆత్మకూరు ఏసి పుల్లయ్య, నందికొట్కూరు క్లస్టర్, ఆత్మకూరు క్లస్టర్ యొక్క ఏపీఎంలు, సీసీలు, వివో ఏలు, బియ్యంలు, ఎస్‌హెచ్‌జి లీడర్స్ మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు. గౌరవ ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ స్త్రీ నిధి ద్వారా ఒక ఎస్.హెచ్.జి. సభ్యురాలు గరిష్టంగా రూ.1,00,000 వరకూ 11% వడ్డీతో స్త్రీనిధి జీవనోపాధి రుణం పొందవచ్చును మరియు రుణ వాయిదాలు ప్రతి నెల పేటీఎం మిషన్ ద్వారా తిరిగి చెల్లించవచ్చు. ఈ విధానం వల్ల సభ్యులు చెల్లించిన రికవరి లు తక్షణమే సభ్యురాలి లోన్ ఖాతా కు జమ అవుతుంది. ఈ పద్ధతి వల్ల ఎస్‌హెచ్‌సిలు రుణ వాయిదాలు చెల్లించుటకు బ్యాంక్ కు వెళ్ళే సమయం ఆదా అవుతుంది.



ఎలాంటి నగదు లావాదేవీలు జరగడానికి, నగదు మొత్తాలు అవకతవకలు పాల్పడటానికి అవకాశం ఉండదు. సభ్యులు రుణవాయిదాల మొత్తాలు తెలిసేలా పారదర్శకంగా ఉంటుంది. సంఘ సభ్యులు వాయిదా చెల్లించిన వెంటనే రశీదు పొందవచ్చును. సభ్యురాలు ఋణ వాయిదా మొత్తంను గతంలో స్వయం సహాయక సంఘ లీడర్ ద్వారా గ్రామ సమైఖ్యకు చెల్లించడం, గ్రామ సమైఖ్య ఖాతా నుండి గ్రామ సంఘం అధ్యక్షుల ద్వారా వి.ఓ.ఎ స్త్రీనిధి ఖాతాకు బదిలీ చేయడం జరుగుతుంది. ఈ విధానం వల్ల సమయం వధా, అదనపు ఖర్చుమొనవి జరుగుతున్నాయి. ఈ విధానం వల్ల సభ్యుల రుణ ఖాతాకు వెంటనే జమ అవ్వడం వల్ల సభ్యులకు అదనపు వడ్డీ పడదు. స్త్రీనిధి నెలసరి వాయిదా మొత్తాలను ఈ పేటీఎం మిషన్ ద్వారా ఒకొక్క సభ్యుల వారిగా లేదా స్వయం సహాయక సంఘం లోని అందరు సభ్యులు కలిసి స్త్రీనిధి బ్యాంక్ కు చెల్లించవచ్చు. అని పగిడ్యాల మండల ఏపీఎం శ్రీనివాసులు ఈ సందర్భంగా తెలియజేశారు.

# నోట్ల మార్పిడి కేసులో 70 లక్షల నగదు స్వాధీనం

- ఇద్దరు నిందితులు అరెస్టు
- డిఎస్పీ మహేశ్వర్ రెడ్డి

నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 07. మనం న్యూస్ : నంద్యాల నూనెపల్లి కు చెందిన శ్రీనివాస రెడ్డి తనను తన స్నేహితులను 5 మంది వ్యక్తులు పరిచయం చేసుకొని 2000 రూపాయలు రద్దు అవుతున్నవి, మా దగ్గర చాలా 2000 రూపాయల నోట్లు వున్నాయి. ఎవరైనా మాకు 500 రూపాయల నోట్లు ఇస్తే వారికి మేము 15% కమిషన్ కలిపి 2000/- రూపాయల నోట్లు ఇస్తామని మాయ మాటలు చెప్పి, రైతునగరం గ్రామము దగ్గరకు జూలై 20 తేదీన పిలిపించుకొని తన దగ్గర, అతని స్నేహితుల దగ్గర మొత్తం 2 కోట్ల 20 లక్షల రూపాయాలు తీసుకొని వెళ్ళినారని ఫిర్యాదు చేశారు.నంద్యాల జిల్లా ఎస్పి రఘువీరా రెడ్డి, అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు ఆదేశాలమేరకు నంద్యాల డీఎస్పీ మహేశ్వరరెడ్డి ఆద్వర్యంలో నంద్యాల రూరల్ సీఐ దస్తగిరి బాబు, నంద్యాల రూరల్ సీఐ రవీంద్ర, నంద్యాల తాలూకా పోలీసు స్టేషన్ ఎస్ఐ రామ మోహన్ రెడ్డి, నంద్యాల మూడవ పట్టణ ఎస్ఐ బాబు వారి సిబ్బంది చంద్ర శేఖర్ కోటేశ్వర రావు మద్దిలేటి, మధుసూదన్ రెడ్డి, కష్ణమ నాయుడు, అందరూ కలిసి రెండు ప్రత్యేక బందములుగా ఏర్పడి ఈ కేసులో ముద్దాయిలు అయిన 1. టంకాల శోభన్ టెలీకి పెంట గ్రామము, సరాబుజ్జిలి మండలము, శ్రీకాకులము జిల్లా ప్రస్తుత నివాసము కుంచుమాంబ వీధి, విశాఖపట్నం, 2. కంచరణ చిన్న బాబు నందిగామ మండలము, శ్రీకాకులము జిల్లా అను వారిని



విశాఖపట్టణము లోని మాధవ ధారా ప్రాంతములో, కుంచుమంభ గుడి వీధిలో గల ఏ4 ముద్దాయి ఇంటి వద్ద అరెస్టు చేసి వారి వద్ద నుండి 70 లక్షల రూపాయల 500 రూపాయల నోట్లను పంచాయతీ దారుల సమక్షములో స్వాధీన పరుచు కొవడమైనది, ఈ కేసులో ఇంకా 06 మంది ముద్దాయిలు అరెస్టు కావాల్సి ఉంది.ఈ కేసులో ప్రతిభ కనబరచిన సిఐలు దస్తగిరి బాబు, నంద్యాల తాలూకా సిఐ రవీంద్ర నంద్యాల రూరల్ సర్కిల్, నంద్యాల తాలూకా పోలీసు స్టేషన్ ఎస్ఐ రామ మోహన్ రెడ్డి, నంద్యాల మూడవ పట్టణ ఎస్ఐ బాబు సిబ్బంది చంద్ర శేఖర్ కోటేశ్వర రావు, మద్దిలేటి, మధుసూదన్ రెడ్డి, కష్ణమ నాయుడులను గౌరవ నంద్యాల ఎస్పి అభినందించారు.

## చిరువ్యాపారి మృతి



మహానంది, సెప్టెంబర్ 07, మనం న్యూస్ : మహానంది పుణ్య క్షేత్రంలో చిరువ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న బాబు (49) గురువారం మతి చెందాడు.మతుడు గత కొన్ని సంవత్సరాలుగా చిరువ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గుంటూరు జిల్లా బాపట్లకు చెందిన బాబు మహానంది దేవస్తానానికి ల్యామినేషన్ ఫోటోలు సర పర చేసేవారు. గడువు ముగియడంతో దేవస్థానం పరిసర ప్రాంతాల్లో బాడుగకు స్థలం తీసుకుని టి విక్రయిస్తూ ఉండేవాడు. వున్నట్లుండి మతి చెందడంతో తోటి చిరువ్యాపారులు సంతాపం ప్రకటించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



మహానంది, సెప్టెంబర్ 07, మనం న్యూస్ : ప్రమాద వశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి గాయపడ్డారు.గురువారం గాజులపల్లి గ్రామానికి చెందిన నాగబ్రాహ్మయ్య సిరివెళ్ల మండలం గుండంపాడు గ్రామానికి వెళ్లి వస్తుండగా పెట్రోల్ బంక్ వద్ద లారీ డి కొనింది. ఈప్రమాదంలో గాయపడ్డ వ్యక్తిని చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారన చేస్తున్నారు.

## గుంతలమయమైన రోడ్డుకు మరమ్మతులు



హొళగుంద, సెప్టెంబర్ 07, మనం న్యూస్: హొళగుంద మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చలువాది రంగమ్మ ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ మీనాక్షి,కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ 6వ వార్డు లోని బస్టాండ్ మెయిన్ రోడ్డు గుంతలు గుంతలుగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని, సమస్య పరిష్కరించాలని సర్పంచ్ మరియు కార్యదర్శిని విన్నవించారు.వెంటనే స్పందించిన సర్పంచ్ తనయుడు చలువాది పంపాపతి,కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ జేసిబి ద్వారా గుంతల రహదారిని చదును చేయించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రజలు వర్షాకాలాన్ని దృష్టలోఉంచుకుని తమ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రవికాంత్, సర్పంచ్ తనయుడు పంపాపతి, మేజర్ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

## ఫీజుల దోపిడీపై విచారణ చేపట్టాలి




ఆదోని, సెప్టెంబర్ 07, మనం న్యూస్ : పట్టణ,మండల పరిధిలో పుట్టగొడుగుల దర్శనమిస్తున్న ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆర్పీఎస్ఎఫ్ డివిజన్ సహాయ కార్యదర్శి హరికష్ణ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకులు సమావేశంలో హరికృష్ణ మాట్లాడారు. ఫీజుల దోపిడీపై ఎంఈఓ విచారణ చేపట్టాలని, ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమాల్లో ఐదు సార్లు వినతి పత్రాలను సమర్పించిన విచారణ చేపట్టలేదని ఆగ్రహ వ్యక్తం చేశారు.ఆ అధికారి అధిక ఫీజుల దోపిడీని ప్రోత్సహిస్తున్నారా అంటూ నిలదీశారు. ప్రభుత్వా అనుమతులు లేకుండా నర్సరీ నుండి పదవ తరగతి వరకు 20వేల నుండి 90 వేల వరకు అనేక సెక్షన్ల పేరుతో అక్రమ ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారని మండిపడ్డారు. పేద మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు మెరుగైన విద్య అందించాలంటే జరుగుతున్న ఫీజులతోపిడిపై సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ స్పందించే విచారణ చేపట్టి సంబంధిత మండల స్థాయి అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మహేష్, పవన్, రాము, విష్ణు, మోహన్, వర్ధన్ పాల్గొన్నారు.

# రక్తహీనత నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టండి

- సంక్షేమ పథకాల లబ్ధి కొరకు ఈ-కెవైసి, ఆధార్ అప్డేట్ తప్పనిసరి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి





కర్నూలు, సెప్టెంబరు, 07, మనం న్యూస్ : రక్తహీనత నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. గురువారం విజయవాడ నుండి సుస్థిర అభివద్ధి లక్ష్యాలు, జగనన్న ఆరోగ్య సురక్ష, విద్య తదితర అంశాలపై అన్ని జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి మాట్లాడుతూ 10సం.ల నుంచి 19సం.ల రక్తహీనత ఉన్న వారికి సంపూర్ణ పోషణ అందజేయడంతో పాటు గర్భిణీ స్త్రీలకు కూడా ఇంటికే రేషన్ అందించడం ద్వారా రక్తహీనతను పూర్తిగా నియంత్రించే అవకాశం ఉంటుందన్నారు. ఎదుగుదల లోపం, బరువు తక్కువగా ఉన్న చిన్నారులపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షకు సంబంధించి మాస్టర్ ట్రైనర్స్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఏఎన్ఎం, సిహెచ్ఓ ఇంటింకి తిరిగి లెప్రసీ, టీబీ లక్ష్యాలను పరిశీలించి ఆన్లైన్ నందు అప్లోడ్ చేయాలన్నారు. అదే విధంగా జిల్లా స్థాయిలో 25వ తేదీ పైలెట్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. సదరు క్యాంపుల నిర్వహిస్తున్న సమయంలో పాఠశాలలో ఎటువంటి లోపాలున్న విద్యార్థులను సదరు క్యాంపులు తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ స్క్రీనింగ్ ద్వారా మొదటి ఫేజ్ ద్వారా ఎంత మంది కంటి వెలుగు ద్వారా అద్దాలు అందాయి, అదే విధంగా రెండవ విడత కంటి వెలుగు ద్వారా అవ్వా, తాతలకు ఎంత మేరకు కంటి వెలుగు ద్వారా చికిత్సలు అందాయి అనే దానిపై సంపూర్ణ అవగాహన వస్తుందన్నారు. సంక్రమించే వ్యాధులకు సంబంధించి లెప్రసీ, టీబీ వ్యాప్తి చెందకుండా స్లమ్స్, ట్రైబల్ ఏరియాలో ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో గర్భవతులు, పాలిచ్చే తల్లులు మరియు విద్యార్థులకు ఎటువంటి రక్తహీనత లేకుండా ఉండే విధమైన చర్యలు తీసుకోవాలని అవసరమైతే రక్తం ఎక్కించే ఏర్పాట్లు చేసుకోవాలని ఐరన్ సపిమెంట్స్, ఐరన్ సుక్రోజ్ మందులు వారికి అందజేయాలని కోరారు. దీని వల్ల మాత మరణాలు తగ్గిపోతాయని తెలియజేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న డాక్టర్ల నియామకాలు భర్తీ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో రక్తహీనత నివారణకు గాను టేక్ మే రేషన్ ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 159 బాల్య వివాహాలను అరికట్టామన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడి వర్కర్లు, సహాయకులను నియమించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఏఎన్ఎం ఏ గ్రామాలలో అయితే విధులు నిర్వర్తిస్తున్నారో సదరు గ్రామాల్లోనే నివాసం ఉండాలన్నారు, సెప్టెంబరు 30వ తేదిలోపు నాటికి ఏఎన్ఎం సదరు గ్రామాల్లోనే నివాసం ఉండాలని ఆదేశించారు. సెప్టెంబరు 11వ తేది నుంచి 16వ తేది వరకు ఇంద్రధనుస్సు కార్యక్రమం ద్వారా 0-5 సంవత్సారాల చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియోలో గుంటూరు, కర్నూలు, విజయనగరం రాష్ట్రంలో మొదటి మూడు స్థానాలు ఉండగా, రెండవ స్థానాన్ని కర్నూలు సాధించడానికి కారణమేమని చీఫ్ సెక్రటరీ కర్నూల్ జిల్లా ఇంచార్జి కలెక్టర్ ని అడుగగా ఇంచార్జి కలెక్టర్ స్పందిస్తూ జిల్లాలో 11 వేల మంది విద్యార్థులను ఓపెన్ స్కూల్లోనూ, ఐటిఐల లోను మరియు ఫెయిల్ అయిన వారిని అక్కడే తిరిగి ఎన్రోల్మెంట్ చేయించడం వల్ల ఇది సాధ్యమైందని తెలిపారు. ఇంకా 15 రోజులు ఈ పద్ధతిని కొనసాగిస్తామని చీఫ్ సెక్రటరీ గారికి ఇంఛార్జి కలెక్టర్ తెలిపారు. కొన్ని జిల్లాల నుండి విద్యార్థులు గుంటూరు, విజయవాడ పట్టణాలకు వచ్చి ఇక్కడ కాలేజీల్లో చేరడం వల్ల వారి జిల్లాలలో సమాచారం లేకుండా పోయిందని, దానిని త్వరలో సరి చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ వార్డు సచివాలయంలో సేవ కోసం సేకరించిన పైకాన్ని స్టేట్ అకౌంట్ గ్రామ సచివాలయ అవార్డు సచివాలయం అకౌంట్ కు వెంటనే జమ చేయాలని ఆదేశించారు. వాలంటీర్ల రిక్రూట్మెంట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్లకి ఆదేశించారు. ప్రతి ఒక్కరూ 10 సంవత్సరాల లోపు ఆధార్ అప్డేట్ చేసుకోవాల్సిన అవసరం ఉందని కాబట్టి జిల్లా కలెక్టర్లు ఆధార అప్డేషన్ మీద దష్టి పెట్టాలని కోరారు. వైయస్సార్ బీమా పథకాన్ని 30 రోజుల్లోపు లబ్ధిదారులకి లబ్ధి చేకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని చీఫ్ సెక్రటరీ కోరారు. ప్రతి స్కీము అమలు కావడానికి ప్రతి ఒక్కరూ ఈకేవైసీ చేసుకుంటేనే లబ్ధి పొందుతారని కాబట్టి ప్రతి స్కీము లబ్ధిదారుడు ఈకేవైసీ ఖచ్చితంగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గ్రామ వార్డు సచివాలయాలతో ఆధార్ను అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయాల్లో కలెక్టర్లు వెంటనే కల్పించుకొని తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఇంచార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీ నిమిత్తం ఓటింగ్ యంత్రాలు తరలింపు

- జిల్లా ఇంచార్జీ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య



కర్నూలు, సెప్టెంబర్ 07, మనం న్యూస్ : ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఓటింగ్ యంత్రాలను పరిశీలన నిమిత్తం ఆయా కంపెనీలకు తరలించడం జరుగుతుందని జిల్లా ఇంచార్జీ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య పేర్కొన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్ ప్రాంగణంలోని ఈవిఎం గోడౌన్ లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఇంచార్జీ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య పరిశీలించారు. అనంతరం ఇంచార్జీ జిల్లా కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కలెక్టరేట్ లోని ఈవిఎం గోడౌన్ లను పరిశీలించడం జరిగిందని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని గోడౌన్లో ఉన్న ఈవీఎం యూనిట్లను 2018 సంవత్సరం కంటే ముందు సరఫరా చేయబడిన ఈవీఎం యూనిట్లు కంపెనీవి పరిశీలన నిమిత్తం 2598 బాక్సులలోని 25,975 ఓటింగ్ యంత్రాలను, హైదరాబాద్ మరియు ఘజియాబాద్లో గల కంపెనీకి తరలించడం జరుగుతుందని ఈవీఎం లను స్కానింగ్ చేయడం జరుగుతుంది అని స్కానింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించామని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ కలెక్టర్ వెంట దేవనకొండ మండల తహ శీల్దార్ వెంకటేష్ నాయక్, చిప్పగిరి మండల తహశీల్దార్ లక్ష్మీ నారాయణ,ఎన్నికల సూపరిండెంట్ మురళి, పార్టీల ప్రతినిధులు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



కర్నూలు, సెప్టెంబర్ 07, మనం న్యూస్ : కర్నూలు నగరంలోని యాదవ సోదర సోదరీమణులు గురువారం స్థానిక కలెక్టరేట్ నుండి సి క్యాంపు మీదుగా నంద్యాల చెక్ పోస్ట్ నందు గల శ్రీకష్ణ ఆలయం వరకు మేళ తాళాలతో, శ్రీకష్ణ రథోత్సవాన్ని గోపిక వేషధారణలతో ర్యాలీ నిర్వహించారు. బుధ, గురు వారం లలో రెండు రోజుల పాటు శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించడం విశేషం. తల్లులకు బాలకృష్ణునిగా, పిల్లలకు చిన్ని కష్ణునిగా, గోపికలకు చిలిపి కృష్ణునిగా పిలుచుకునే శ్రీకృష్ణ భగవానుని జన్మదిన వేడుకలు ఆకట్టుకున్నాయి. ఆనాడు శ్రీకృష్ణ పరమాత్ముడు మహాభారతంలో యుద్ధ సమయంలో బోధించినటు వంటి మార్గదర్శకాలు నేడు భగవద్గీతగా, యావత్ ప్రపంచానికి మా ర్గదర్శకంగా నిలిచిందని తెలియజేయుటకు గర్వపడుతున్నామని శ్రీ కృష్ణాష్టమిని పురస్కరించుకొని యావత్ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నామని అలాగే నీతికి, నిజాయితీకి, మంచితనానికి నిలువైనటువంటి యాదవులకు రాజకీయ పార్టీలు ఆశ్రయమిచ్చి వారికి ఎమ్మెల్యే టికెట్లు, ఎంపీ టికెట్లు ఇచ్చి వారి యొక్క చైతన్యాన్ని, వారి యొక్క సేవా దక్పథాన్ని ప్రజలకు అందేలా రాజకీయ పార్టీలు కషి చేయాలని యాదవ కుల పెద్దలు సమావేశం లో పేర్కొన్నారు. యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అయ్యన్న యాదవ్, ఉపాధ్యక్షులు శ్రీరామ్ యాదవ్ గార్ల అధ్యక్షతన జరిగినటువంటి ఈ కార్యక్రమంలో యాదవ పెద్దలు తిమ్మయ్య యాదవ్, బాల మద్దయ్య యాదవ్, నారాయణ యాదవ్, శేషఫణి యాదవ్, హరికృష్ణన్ యాదవ్, రాహుల్ యాదవ్, రఘు గిరి యాదవ్, వరుణ్ కుమార్ యాదవ్, మండడి మల్లికార్జున యాదవ్, గౌతమ్ యాదవ్, రాము యాదవ్, శేఖర్ యాదవ్, రాజు యాదవ్ , సోమన్న యాదవ్ సీతారాం యాదవ్, నాగేశ్వరరావు యాదవ్ ,విజయలక్ష్మి యాదవ్, ఆదోని రమేష్ యాదవ్, హుస్సేనప్ప యాదవ్ తదితరులు పాల్గొన్నారు .

## భగవద్గీత ద్వారా మనిషి సంతోషంగా ఎలా జీవించాలో తెలుస్తుంది

- తెదేపా నేత టి.జి.భరత్
- క్రిష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ఇస్కాన్ టెంపుల్, గోశాలల్లో ప్రత్యేక పూజలు



కర్నూలు, సెప్టెంబర్ 07, మనం న్యూస్ : భగవద్గీత ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని ఇస్కాన్ టెంపుల్లో ఆయన క్రిష్ణాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇస్కాన్ సంస్థాపక ఆచార్యులు శ్రీలప్రభుపాదుల వారికి పుష్పాంజలి సమర్పించారు. తర్వాత జగన్నాదబలదేవ సుభద్రామాయిలకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం నగర శివారులోని గాయత్రీ గోశాలను సందర్శించి క్రిష్ణాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి ఉట్టి కొట్టారు. అనంతరం గోమాతను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ మనిషి సంతోషంగా ఎలా బ్రతకాలో భగవద్గీత ద్వారా తెలుసుకోవచ్చన్నారు. శ్రీ క్రిష్ణుడుని ఆరాధించడంతో పాటు ప్రతి ఒక్కరూ గోమాతను కూడా దర్శించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ ఆలయ నిర్వాహకులు, గాయత్రీ గోసేవ సమితి గౌరవ అధ్యక్షులు విజయ్ కుమార్, అధ్యక్షులు జగదీష్ గుప్త, ఇల్లూరు లక్ష్మయ్య, ఇల్లూరు రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న భూ హక్కు పత్రాలు పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టండి

- భూ పరిపాలన ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్



కర్నూలు, సెప్టెంబర్ 07, మనం న్యూస్ : సెప్టెంబర్ 30వ తేదీ నాటికి పెండింగ్లో ఉన్న భూ హక్కు పత్రాలు పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని భూ పరిపాలన ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. గురువారం విజయవాడ సిసిఎల్ఏ కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో రీ సర్వేకి సంబంధించిన అంశాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భూ పరిపాలన ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భూ పరిపాలన ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూ హక్కు పత్రాల పంపిణీకి సంబంధించి ప్రత్యేక దష్టి సారించిందని అందుకుగాను సెప్టెంబర్ 30వ తేదీ నాటికి పెండింగ్లో ఉన్న భూ హక్కు పత్రాలు పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని భూ పరిపాలన ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. కొన్ని జిల్లాలో ఆన్లైన్ నందు పెండింగ్ లో ఉన్న కరెక్షన్ ఆఫ్ మాడ్యూల్స్ అంటే భూ హక్కు పత్రాలలో వచ్చే వ్యక్తి పేరు, ఊరి పేరు, ఖాతా నెంబరు తదితర వాటిని వెరిఫై చేసే వాటిలో ఎటువంటి తప్పిదాలు లేకుండా ఈ శనివారం నాటికి పూర్తి చేయాలని తదనంతరం భూ హక్కు పత్రాలను జెనరేట్ చేసి ప్రింటింగ్ కి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్లో ఉన్న స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ నిర్దేశించిన గడువు లోపు పూర్తి చేయాలన్నారు. గతంలో భూమిలేని నిరుపేదలందరికీ అసైన్ చేసిన ప్రభుత్వ భూమిలో లబ్ధిదారుడు ఉన్నాడా, వారి వారసులు ఉన్నారా లేదంటే వేరే ఎవరైనా ఉన్నారా వారికి ఏ సంవత్సరంలో కేటాయించారు వంటి వివరాలను ఆన్లైన్లో అప్లోడ్ చేసే ప్రక్రియ సెప్టెంబర్ 10 తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ ఫేస్ 2 కింద పెండింగ్లో ఉన్న భూహక్కు పత్రాలు జిల్లాకు రాగానే త్వరితగతిన వెంటనే పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ రెడ్డి, రమణకాంత్ రెడ్డి, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్లిష్టమైన యాంజియోప్లాస్టీ విజయవంతం




కర్నూలు, సెప్టెంబర్ 07, మనం న్యూస్ : సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ గురు ప్రకాష్, ఆధునిక ఇమేజింగ్,చికిత్స విధానాలతో, కర్నూలుకు చెందిన మహిళా రోగి గుండె రక్తనాళాల్లో ఉన్న క్లిష్టమైన అడ్డంకిని విజయవంతంగా తొలిగించారు. గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ముఖ్యమైన రక్తనాళాలలో ఒకటైన ఎడమ సర్కమ్ఫ్లెక్స్ ఆర్టరీలో సంక్లిష్టమైన ఆపరేషన్ను విజయవంతంగా నిర్వహించడంతో కర్నూలుకు చెందిన మహిళకు పునర్జన్మను ప్రసాదించారు. గుండె రక్తనాళాలలో ఉన్నఅడ్డంకిని తొలగించటానికి స్టెంట్ను అమర్చే ఒక నాన్-ఇన్వాసివ్ టెక్నిక్. డాక్టర్ గురు ప్రకాష్, గుండె వ్యాధుల నిపుణులు, యశోద హాస్పిటల్స్, మాట్లాడుతూ, ''రోగి గుండె ఆరోగ్యానికి కీలకమైన రక్తనాళం అయిన ఎడమ సర్కమ్ఫ్లెక్స్ ధమనిలో అడ్డంకి ఏర్పడింది. మరియు సవాలు చేసే భాగం ఏమిటంటే, ఆ అడ్డంకి చాలా కఠినమైన కాల్షియమ్తో ఏర్పడింది. దానిని కర్నూలులో రెండుసార్లు యాంజియోప్లాస్టీ ద్వారా తొలగించే ప్రయత్నాలు విఫలమయ్యాయి. అప్పుడు వ్యాధి తీవ్రతను దష్టిలో పెట్టుకుని, హైదరాబాదులోని యశోద ఆసుపత్రిని సందర్శించమని రోగికి వైద్యులు సలహా ఇచ్చారు. యశోద హాస్పిటల్లో, డాక్టర్ గురు ప్రకాష్ , రోగి ఎడమ సర్కమ్ఫ్లెక్స్ రక్తనాళం నుండి కాల్సిఫైడ్ అడ్డంకిని తొలగించడానికి గైడ్లైనర్, మైక్రో-కాథెటర్ గ్రాండ్స్లామ్ గైడ్ వైర్తో సహా అడ్వాన్స్ ఇంటర్వెన్షనల్ టూల్స్ను ఉపయోగించి చికిత్సను విజయవంతం చేశారు. యశోద హార్ట్ ఇన్స్టిట్యూట్లో అధునాతన క్యాథ్లాబ్, అధునాతన ఇమేజింగ్ టెక్నాలజీలైన, అధునాతన పరికరాలున్నాయని, ఇవి సంక్లిష్టమైన శస్త్రచికిత్సలలో రోగులకు సంరక్షణను అందించడానికి ఉపయోగపడుతాయని డాక్టర్ గురు ప్రకాష్ పేర్కొన్నారు. యశోద గ్రూప్ గురించి యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ 3 దశాబ్దాలుగా విభిన్న వైద్య అవసరాలు కలిగిన వ్యక్తుల కోసం నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందిస్తోంది. వైద్య చికిత్సలో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను అందించే అత్యుత్తమ కేంద్రంగా యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అభివద్ధి చెందింది. యశోద హాస్పిటల్ సోమాజిగూడ, సికింద్రాబాద్, మలక్పేట్ మరియు హైటెక్ సిటీలలో 4000 పడకలతో 4 ఇండిపెండెంట్ హాస్పిటల్స్ ఉన్నాయి. నాణ్యత మరియు సేవలో శ్రేష్ఠతో ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తుంది.యశోద ప్రాంతీయ సమన్వయ కర్తలు వెంకటాద్రి,రమణ,రాజారెడ్డిలు పాల్గొన్నారు

## శ్రీశైలంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కిట్ల పంపిణీ



శ్రీశైలం, సెప్టెంబర్ 07, మనం న్యూస్ : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన క్రియాశీలక సభ్యత్వం కిట్ల పంపిణీ కార్యక్రమం శ్రీశైలం నియోజకవర్గం, శ్రీశైలంలో జనసేన నాయకుడు రౌతు అశోక్ కుమార్ జనసేన పార్టీ (శ్రీశైలం)ఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన పార్టీ కార్యనిర్వహణ కార్యదర్శి ఆధ్వర్యంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రౌతు అశోక్ కుమార్ మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న వారికి ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినప్పుడు ఐదు లక్షల రూపాయల బీమా అందజేయడం జరుగుతుందని కార్యకర్తల సంక్షేమం దష్టిలో పెట్టుకొని పవన్ కళ్యాణ్ ఈ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. 2024 ఎన్నికలకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఇటీవల జరిగిన సర్వేలో రాష్ట్రంలో 70శాతం మంది ప్రజలు జగన్మోహన్రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఫలితాలు తెలుపుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అతి కొద్దిమందికే అందుతున్నాయన్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. పవన్ కళ్యాణ్ రైతు భరోసా యాత్ర చేస్తూ చనిపోయిన కౌలు రైతు కుటుంబాలకు లక్ష రూపాయలు ఆర్థికంగా సహాయం చేస్తూ అండగా ఉన్నాడని రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులు రైతులు ఉద్యోగస్తుల చూపు ఇప్పుడు పవన్ కళ్యాణ్ వైపు ఉందని కచ్చితంగా 2024 లో సీఎం అవ్వడం తథ్యమని అన్నారు. నాయకులు రౌతు అశోక్ కుమార్ జనసేన పార్టీ (శ్రీశైలం)ఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన పార్టీ కార్యనిర్వహణ కార్యదర్శి మాట్లాడుతూ సైనికులకు అండగా ఉంటామని రాష్ట్రంలో రాజకీయ మార్పులు జరగడం తథ్యమని ఆకాశాన్నంటిన ధరలతో ప్రజ లు ఇబ్బందులు పడుతున్నారని వారు ఇప్పుడు కొత్త నాయకత్వం వైపు చూస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యక ర్తలు. మల్లికార్జున, సుధాకర్, రాంబాబు, నరసింహాచారి, చాంద్ భాషా, వంశీ, శ్రీనివాసులు, మల్లికార్జున్ రెడ్డి, దేవరాజ్, సాయికుమార్,బాబు మస్తాన్, నాగాంజనేయులు, సాయి సుధాకర్, రెహమాన్,శివయ్య, పవన్, మల్లికార్జున్, నాగేంద్ర, పాల్గొన్నారు స్థానిక ఎన్నికలలో పోటీ చేసి గ్రామ స్థాయి నుండి జనసేన పార్టీని బలోపేతం దిశగా అడుగులు వేయాలని దానికి యువకులంతా సిద్ధం కావాలని ముందస్తు ఎన్నికలు ఎప్పుడు వచ్చి సిద్ధంగా ఉండాలని తెలియజేశారు.

## పేదల పాలిట వరం



కల్లూరు, సెప్టెంబర్ 07, మనం న్యూస్ : జగనన్న శాశ్వత భూహక్కు చట్టం (ఓటియస్) పేదలకు ఓ వరం అని నగర మేయర్ బి.వై. రామయ్య పేర్కొన్నారు. 47వ సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించినప్పుడు సైదుల రంగమ్మ అనే ఓ మహిళ ఓటియస్కు ధరకాస్తు చేశానని, కానీ పట్టా మంజూరుకాలేదని మేయర్, ఎమ్మెల్యే దష్టికి తీసుకోరాగ వెంటనే వారు అధికారులతో మాట్లాడారు. దీంతో పట్టా మంజూరైంది. గురువారం నగర మేయర్ తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులు రంగమ్మకు పట్టాను అందజేశారు. కార్యక్రమంలో అడ్మిన్ బి.వెంకటశివ, సిబ్బంది మహమ్మద్ రఫి, అరుణ్, తిరుపాలు, కన్వీనర్ భవాని తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం - స్పందన

- నేడే గోస్పాడు నుండి ప్రారంభం
- జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్



నంద్యాల, సెప్టెంబర్, 07, మనం న్యూస్ : ప్రజా ఫిర్యాదుల మెరుగైన పరిష్కారం కోసం మండల స్థాయిలో ఈనెల 8న గోస్పాడులో జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ గురువారం తెలిపారు. జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు అన్ని మండల కేంద్రాలలో నిర్వహించాలని ప్రభుత్వం జి.ఓ నెం. 1775 జారీ చేస్తూ ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్ర ద్ధ తీసుకోవాలని పేర్కొన్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజల సమస్యలకు మెరుగైన, వేగవంతమైన పరిష్కారం కోసం మండల కేంద్రంలో నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందన్నారు. ఇకపై మండలాలలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రతి బుధ వారం, శుక్రవారం దినాలలో నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ క్రమంలో భాగంగా సెప్టెంబర్ 8వ తేదీ గోస్పాడు మండలం, 13వ తేదీ శిరివెళ్ల, 15వ తేదీ బండి ఆత్మకూరు, 20వ తేదీ నంద్యాల, 22వ తేదీ బేతంచర్ల, 27వ తేదీ బనగానపల్లి, 29వ తేదీ పాణ్యం మండలాల్లో స్పందన కార్యక్రమం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో జగనన్నకు చెబుదాం గ్రీవెన్స్ కార్యక్రమం జరిగే ప్రదేశం, వివరాలు గ్రామ, వార్డు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల ద్వారా ప్రజలకు తెలిసేలా విస్తత ప్రచారం చేయాలని... సంబంధిత డిఎల్డిఓలు సమన్వయం చేసుకోనెలా ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

## వైయస్ఆర్ భీమా అందజేత

నందికొట్కూరు టౌన్, సెప్టెంబర్ 07, (మనం న్యూస్) : నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని సాయిబాబా పేట 13వ వార్డు నందు వీరనాల లక్ష్మినారాయణ మరణించడంతో ఆ వార్డు కౌన్సిలర్ పి.శాంత కుమారి ఆధ్వర్యంలో వైయస్ఆర్ భీమా రూ.10,000 మతుడి కుటుంబ సభ్యులకు గురువారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ పి.రమేష్, వైయస్ఆర్ సిపి టౌన్ వైస్ ప్రెసిడెంట్ చింతా విజ్జి, వెల్ఫేర్ సెక్రెటరీ పి.మద్దిలేటి, వాలంటీర్ సి.దీప్తి పాల్గొన్నారు.



## డివిలియర్స్ రికార్డుపై గురి పెట్టిన డికాక్..

### మరో 23 పరుగులు చేశాడంటే..?

దక్షిణాఫ్రికా విధ్వంసక ఓపెనర్ క్వింటన్ డికాక్ ప్రపంచ కప్ తర్వాత వన్డేలకు గుడ్ బై చెప్పనున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే. ఎన్నో కళాత్మక ఇన్నింగ్స్లు ఆడిన ఈ విధ్వంసక ఓపెనర్ ఏబీ డివిలియర్స్ రికార్డుపై గురి పెట్టాడు. మరో 23 పరుగులు కొడితే అతను 6 వేల పరుగుల క్లబ్లో చేరతాడు. అవును.. డివిలియర్స్ మాత్రం 147 ఇన్నింగ్స్లో ఈ మైలురాయి దాటాడు. డికాక్ 23 రన్స్ చేస్తే దక్షిణాఫ్రికా తరపున వేగంగా 6వేల రన్స్ చేసిన రెండో క్రికెటర్గా రికార్డు సృష్టిస్తాడు. ఈ జాబి తాలో హషీం ఆమ్లా అగ్రస్థానంలో ఉన్నాడు. ఆమ్లా 123 ఇన్నింగ్స్లో ఈ ఫీట్ సాధించాడు. డికాక్ ప్రస్తుతం ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్లో ఆడుతున్నాడు. అయితే.. తొలి వన్డేలో 14 పరుగులకే ఔటయ్యాడు. మిగతా రెండు వన్డేల్లో అతను రాణిస్తే 6వేల క్లబ్లో చేరతాడు. వరల్ కప్ స్క్వాడ్ ఎంపికకు ముందుగానే డికాక్ రిటైర్మెంట్ నిర్ణయాన్నివిషయాన్ని సెలెక్టర్లకు తెలియజేశాడు. వాళ్లు కూడా డికాక్ నిర్ణయానికి అంగీక రించినట్టు తెలుస్తోంది.

### నాలుగో క్రికెటర్గా రికార్డు

డికాక్ 2013లో వన్డేల్లో అరంగేట్రం చేశాడు. వికెట్ కీపర్, బ్యాటర్ అయిన డికాక్ విధ్వంసక ఓపెనర్గా సఫారీ జట్టుకు ఎన్నో విజయాలు అందించాడు. అంతేకాదు ఈ లెఫ్ట్ హ్యాండర్ 21 ఇన్నింగ్స్లోనే వెయ్యి పరుగుల మైలురాయికి చేరువయ్యాడు. దాంతో, తక్కువ ఇన్నింగ్స్లో 1,000 పరుగులు చేసిన నాలుగో క్రికెటర్గా రికార్డు సృష్టించాడు. ఈ ఫార్మాట్లో అతడి అత్యధిక స్కోర్ .. 178. స్వదేశంలో ఇప్పటివరకూ 140 వన్డేలు ఆడిన ఈ లెఫ్ట్ హ్యాండర్ 44.85 సగటుతో 5,966 రన్స్ కొట్టాడు. అందులో 17 సెంచరీలు, 29 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అంతేకాదు దక్షిణాఫ్రికా బెస్ట్ వికెట్ కీపర్లలో ఒకడైన డికాక్ 183 క్యాచ్లు, 14 స్టంపింగ్స్తో 197 మంది బ్యాటర్లను పెవిలియన్ పంపాడు.

# ఆ మ్యాచ్‌ను మహాభారతంలా చిత్రీకరిస్తున్నారు..

### దాయాదుల పోరుపై అక్తర్ ఆసక్తికర వ్యాఖ్యలు



సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ జట్లు కేవలం ఐసీసీ టోర్నీల్లో మాత్రమే తలపడుతున్నాయి. దాంతో, ఇరుజట్ల మధ్య మ్యాచ్ అంటే చాలు అభిమానుల్లో భారీ అంచనాలు ఉంటున్నాయి. త్వరలో భారత గడ్డపై జరుగనున్న వన్డే ప్రపంచ కప్‌లో దాయాదులు అమీతుమీ తేల్చుకోనున్నాయి. అయితే.. ఇప్పటి నుంచే ఆ మ్యాచ్ అంచనాలు పెంచేసేలా మాజీలు ఆసక్తికర వ్యాఖ్యలు చేస్తున్నారు. తాజాగా పాకిస్థాన్ మాజీ పేసర్ షోయబ్ అక్తర్ మాట్లాడుతూ.. వచ్చే నెల 14న అహ్మదాబాద్ వేదికగా జరుగనున్న మెగా ఫైట్లో టీమ్ఇండియాపైనే ఒత్తిడి అధికంగా ఉంటుందని అన్నాడు. 'వన్డే వరల్డ్కప్లో పాకిస్థాన్ ఎలాంటి ఒత్తిడి లేకుండా బరిలోకి దిగనుంది. సొంతగడ్డపై అశేష ప్రేక్ష కుల మధ్య ఆడనున్న టీమ్ఇండియాపైనే ఎక్కువ ప్రెషర్ ఉండనుంది. ఇలాంటి సమయంలో పాకిస్థాన్ జట్టే మెరుగైన ప్రదర్శన చేస్తుంది. ఈ టోర్నీ ద్వారా భారత క్రికెట్కు కాసుల పంట పండనుంది. ప్రసార మాధ్యమాల్లో భారత్, పాక్ పోరును ఇప్పటికే మహాభారతంలా చిత్రీకరిస్తున్నారు. ఆ మ్యాచ్లో టీమ్ఇండియాను విజేతగాను తేల్చేశారు కూడా. అయితే.. ఇదంతా మ్యాచ్కు ముందు రోహిత్ సేనపై ఒత్తిడి పెంచుతుంది అని అక్తర్ చెప్పుకొచ్చాడు.

### వాళ్లు నిరంతరం రాణించాల్సిందే

గత రెండేండ్లుగా ఇరు జట్ల ఆటతీరును పరిశీలిస్తే.. భారత్ కంటే పాకిస్థాన్ ఎంతో మెరుగ్గా ఉందని అక్తర్ వ్యాఖ్యానించాడు. టీమ్ ఇండియా తుది జట్టు కూర్పుపై ఇప్పటి వరకు స్పష్టత రాలేదని, అదే పాక్ విషయానికి వస్తే.. చాన్నాళ్లుగా బాబర్ సైన్యం నిలకడైన ప్రదర్శన చేస్తున్నదని ఈ రావల్పిండి ఎక్స్ప్రెస్ వెల్లడించాడు. రెండేండ్లుగా భారత్ తుది జట్టు స్థిరంగా లేదు. నాలుగో స్థానంలో ఆడే ప్లేయర్ ఎవరో ఇప్పటి వరకు నిర్ణయించలేకపోయారు. దాంతో, కోహ్లీ, రోహిత్ నిరంతరం మెరుగైన ప్రదర్శన చేయాల్సిందే. చాహల్ను ఎందుకు ఎంపిక చేయలేదో నాకు అర్థం కాలేదు. కింది స్థాయిలో బ్యాటింగ్ చేయగలవాళ్లు ఉండాలని భారత్ భావిస్తుంటే పప్పులో కాలేసినట్లే. ఎందుకంటే.. టాప్-5 ఆటగాళ్లు ఆడలేని చోట 8వ, 9వ స్థానాల్లో బ్యాటింగ్కు వచ్చే ఆటగాళ్ల నుంచి మరీ ఎక్కువగా ఆశించడం తప్పే' అని అక్తర్ అన్నాడు. ఆసియా కప్లో భాగంగా భారత్, పాకిస్థాన్ మధ్య ఈ నెల 10 సూపర్-4 మ్యాచ్ జరగనున్న విషయం తెలిసిందే.

# భారత బృందంలో ఈ ఇద్దరూ మిస్..

### నేను సెలెక్టర్‌గా ఉంటే అతడికి చోటు దక్కేది : భజ్జీ



వచ్చే నెల 5 నుంచి భారత్ వేదికగా వన్డే ప్రపంచ కప్ జరుగనుంది. దాంతో, రెండు రోజుల క్రితం సెలెక్షన్ కమిటీ 15 మందితో కూడిన బృందాన్ని ప్రకటించింది. అయితే.. అందులో ప్రధానంగా ఇద్దరు ఆటగాళ్లు మిస్ అయ్యారని భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ అన్నాడు. సొంతగడ్డపై జరుగనున్న మెగా టోర్నీలో స్పిన్నర్లు కీలక పాత్ర పోషించే అవకాశం ఉండగా.. భారత్ మాత్రం కేవలం ఏకైక స్పెషలిస్ట్ స్పిన్నర్ (కుల్దీప్ యాదవ్)ను ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో భజ్జీ మాట్లాడుతూ.. యుజ్వేంద్ర చాహల్‌తో పాటు లెఫ్టార్మ్ సీమర్ అర్ష్ దీప్ సింగ్‌కు చోటు దక్కాల్సిందని అభిప్రాయపడ్డాడు. 'వరల్ కప్ స్క్వాడ్లో ఇద్దరి లోటు కనిపిస్తోంది. పరిమిత ఓవర్ల క్రికెట్లో ఎంతో ప్రమాదకరమైన మణికట్టు స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్తో పాటు అర్షీప్ సింగ్ను ఎంపిక చేయాల్సింది. కొత్త బంతితో చక్కటి ప్రదర్శన చేసే అర్షీప్ను ఎందుకు తీసుకోలేదో అర్థం కాలేదు. మ్యాచ్ ఆరంభంలో వికెట్లు తీసే సత్తా ఉన్న అర్ష్ దీప్ అందుబాటులో లేక పోవడం పెద్ద లోటే. ఆస్ట్రేలియాకు మిషెల్ స్టార్క్, పాకిస్థాన్‌కు షాహీన్ షా అఫ్రిది ఎలాగైతే ఆరంభంలోనే వికెట్లు తీస్తారో అలాగే అర్ష్ దీప్ కూడా పనికొచ్చేవాడు. ఇక చాహల్ విషయానికి వస్తే.. అతడు మ్యాచ్ విన్నర్ అని గతంలోనే నిరూపించుకున్నాడు. అతడు జట్టులో ఉండాల్సింది. నేను జట్టు మేనేజ్మెంట్లో భాగ మైతే తప్పకుండా చాహల్ను ఎంపిక చేసేవాడిని' అని హర్భజన్ తెలిపాడు. ఇక ఈ మెగాటోర్నీలో సూర్య కుమార్ యాదవ్ కీలక మవుతాడని భజ్జీ జోస్యం చెప్పాడు. ఎలాంటి స్థితి నుంచైనా మ్యాచ్ను ముందుకు తీసుకెళ్లగల సత్తా అతడిలో ఉందని అభిప్రాయపడ్డాడు.

# సెంచరీతో పోరాడిన కెప్టెన్ బవుమ..

### తొలి వన్డేలో ఆసీస్ టార్గెట్..?




ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి వన్డేలో దక్షిణాఫ్రికా టాపార్డర్ బ్యాట ర్లు చేతులెత్తేశారు. దాంతో, ఆతిథ్య జట్టు 222 పరుగులు ఆలౌటయ్యింది. కెప్టెన్ తెంబ బవుమ (114 నాటౌట్ : 142 బంతుల్లో 14 ఫోర్లు, ఒక సిక్స్) శతకంతో ఒంటరి పోరాటం చేశాడు. అతడికి సహకరించేవాళ్లు కరువవ్వడంతో సఫారీ జట్టు కుప్ప కూలింది. కంగారు జట్టు బౌలర్లలో హేజిల్వుడ్ మూడు, స్టోయినిస్ రెండు వికెట్లు తీశారు. టాస్ గెలిచిన ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ సఫారీలకు బ్యాటింగ్ అప్పగించాడు. ఓపెనర్ క్వింటన్ డికాక్(11)ను స్టోయినిస్ ఔట్ చేశాడు. అక్కడితో మొదలు వచ్చిన వాళ్లు వచ్చినట్టు పెవిలియన్కు క్యూ కట్టారు. వాన్ డెర్ డస్సెన్(8), ఎయిడెన్ మరక్రం (19), క్లాసెన్(14) నిరాశ పరిచారు. ఆల్రౌండర్ మార్కో జాన్సెన్ ఒక్కడే 32 పరుగులతో రాణించాడు. ఆ తర్వాత చివరి వికెట్గా వచ్చిన ఎంగిడితో కలిసి బవుమా పోరాడాడు. ఆడం జంపా బౌలింగ్లో ఫోర్ కొట్టి సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఎంగిడిని హేజిల్వుడ్ బౌల్ చేయడంతో సఫారీ ఇన్నింగ్స్కు తెరపడింది.




## అందంతో మతి పోగొడుతోంది

మెగా హీరో వరుణ్ తేజ్‌తో కంచె సినిమాలో హీరోయిన్‌గా నటించిన ముద్దుగుమ్మ ప్రగ్యా జైస్వాల్ మంచి పేరు దక్కించుకుంది. కంచె సినిమాలో ఆమె పోషించిన పాత్రకు గాను మంచి గుర్తింపు దక్కించుకుంది. అందాల ఆరబోత విషయంలో ఈ అమ్మడు ఏమాత్రం వెనక్కి తగ్గకుండా సోషల్ మీడియాలో సందడి చేస్తూనే ఉంది. ప్రగ్యా జైస్వాల్ సినిమాల్లో అదృష్టం కలిసి రాకపోవడంతో ఆకట్టుకోలేక పోయింది. అయితే సోషల్ మీడియాలో హాట్ ఫోటోల కారణంగా రెగ్యులర్ గా వార్తల్లో ఉంటూనే ఉంది. తాజాగా మరోసారి ఈ అమ్మడు నడుము అందం చూపిస్తూ ఆకట్టుకుంది. ఈ రేంజ్ అందాల ఆరబోత చేస్తూ ఉన్నా కూడా సినిమాల్లో ఆఫర్లు రాకపోవడం ఏంటి పాపం అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా పోటో షూట్‌లో ఎల్లో డ్రెస్‌లో ఎద సౌందర్యం ను చూపిస్తూ నడుము అందాలతో కవ్విస్తోంది. అదిరి పోయే అందాల ఆరబోతకు ప్రతి ఒక్కరు కూడా నోరు వెళ్లబెడుతూ ఉంటారు. ఆహా ప్రగ్యా అందం ముందు బాలీవుడ్ ముద్దుగుమ్మల అందం కూడా దిగదుడుపే అన్నట్లుగా ఆమె ఫాలోవర్స్ కామెంట్స్ చేస్తున్నారు. చక్కని స్కిన్ టోన్‌తో పాటు మంచి ఫిజిక్ ప్రగ్యా సొంతం. అందుకే ఎంతగా స్కిన్ షో చేసినా కూడా అందంగానే కనిపిస్తుంది తప్ప ఎబెట్టుగా అస్సలు ఉండదు. ఆమె అందాల ఆరబోత ఫోటోలు ఎప్పుడు కూడా బాగాలేవు అనిపించుకోలేదు. ప్రతి ఫోటో కూడా కన్నుల విందు అన్నట్లుగానే ఉంటుంది.

# ఉస్తాద్ భగత్ సింగ్ బ్యాక్ టు యాక్షన్..


### పవన్ కల్యాణ్ టీం స్టన్నింగ్ అప్‌డేట్

పవన్ కల్యాణ్ టైటిల్ రోల్ పోషిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్. హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తోంది. ఇప్పటికే భారీ యాక్షన్ షెడ్యూల్ చిత్రీకరణకు అంతా సిద్ధమైంది. ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ రేపటి నుంచి షురూ కానుంది. అంటూ హరీష్ శంకర్ ట్వీట్ చేస్తూ రిలీజ్ చేసిన స్టిల్ నెట్టింట హల్‌చల్ చేస్తోంది. ముందుగా అందించిన అప్డేట్ ప్రకారం ఉస్తాద్ భగత్ సింగ్ యాక్షన్ మూడ్లోకి దిగాడు. పవన్ కల్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సెట్స్లో జాయిన్ అయ్యాడు. భారీ, పవర్ ప్యాక్డ్ షెడ్యూల్ షూటింగ్ కొనసాగుతోంది.. అని మైత్రీ మూవీ మేకర్స్ ట్వీట్ చేసింది. ఇప్పుడీ ట్వీట్ నెట్టింట వైరల్ అవుతోంది. ఉస్తాద్ భగత్ సింగ్ గ్లింప్స్ ఇప్పటికే మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. భగత్.. భగత్ సింగ్ మహంకాళి పోలీస్‌స్టేషన్, పత్తర్ గంజ్, ఓల్ సిటీ. ఈ సారి పర్ఫార్మన్స్ బద్దలైపోద్ది.. అంటూ పవన్ కల్యాణ్ తనదైన మ్యానరిజంతో చెబుతున్న డైలాగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతూ.. సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ చిత్రానికి రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు. గబ్బర్ సింగ్ లాంటి బ్లాక్ బస్టర్ కాంబినేషన్లో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీ గానే ఉన్నాయి. ఈ చిత్రంలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్లో నటిస్తోంది. మరోవైపు పవన్ కల్యాణ్ ఓజీ గ్లింప్స్ కూడా ఇప్పటికే టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది.



మనం సినిమా
manamcinema

# దేవర సైలెన్స్ వెనుక రీజన్.?




యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఆర్‌ఆర్‌ఆర్ తర్వాత చేస్తున్న దేవర సినిమా మీద అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ సినిమా విషయంలో మేకర్స్ అంతా పర్ఫెక్ట్ ప్లానింగ్‌తో ఉన్నారు. యువ సుధ ఆర్ట్స్ క్రియేషన్స్ బ్యానర్, ఎన్టీఆర్ ఆరట్స్ కలిసి నిర్మిస్తున్న దేవర సినిమాను కొరటాల శివ డైరెక్ట్ చేస్తున్నారు. సినిమాలో తారక్‌తో బాలీవుడ్ అందాల భామ జాన్వి కపూర్ హీరోయిన్‌గా నటిస్తుంది. అనిరుద్ రవిచంద్రన్ మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమా రెండు షెడ్యూల్ షూటింగ్ పూర్తి చేసుకుంది. రీసెంట్‌గా శంషాబాద్‌లో భారీ యాక్షన్ పార్ట్ షూట్ జరుపుకున్న దేవర సినిమా త్వరలో మరో షెడ్యూల్‌కి రెడీ అవుతుంది. అయితే ఈ సినిమా షూటింగ్ జరుగుతున్నా ఎలాంటి అప్డేట్స్ కూడా బయటకు రాకుండా చేస్తున్నారు. కొరటాల శివ సినిమా గురించి అఫీషియల్‌గా అనౌన్స్ చేసే వరకు ఒక్క ఫోటో కూడా బయటకు రాకూడదని అనుకుంటున్నాడు. షూటింగ్ స్పాట్‌కి 24 క్రాఫ్ట్కు సంబంధించిన ఎవరు కూడా సెల్ ఫోన్లు లేకుండా షూటింగ్‌లో పాల్గొనేలా చేస్తున్నారట. దేవర సినిమాతో తారక్‌కి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ హిట్ ఇవ్వాలని కొరటాల శివ అద్భుతమైన ప్లానింగ్‌లో ఉన్నారు. సినిమా నుంచి ఎలాంటి లీక్స్ లేకుండా ఒకేసారి టీజర్‌తో సినిమా రేంజ్ చూపించాలని ఫిక్స్ అయ్యారట.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.